
Published from Ananthapuramu
RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:02 | సంచిక:254 | బుధవారం | జూన్ 04, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.02 | Issue No.254 | Wednesday | 04 June 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు: రఘురామకృష్ణరాజు



**గంజాయి బ్యాచ్ ను కలవడ మేంటని జగన్ కు రఘురామ ప్రశ్న**
**పోలీసులపై హత్యాయత్నం చేసినవారికి జగన్ అండదండలా? అని మండిపాటు**
**నన్ను కస్టడీలో కొట్టించింది జగనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వైసీపీ అధినేత జగన్ తీరుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను జగన్ పరామర్శించడం దిగజారుడు ఓట్ల రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలు ఉండవనేది జగన్ లాంటి వారిని చూసే పుట్టింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి ఆయన రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు" అని రఘురామ వ్యాఖ్యానించారు. పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులకు జగన్ అండదండలు అందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యల ద్వారా జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు.గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, జగనే తనను కస్టడీలో కొట్టించారని రఘురామ సంచలన ఆరోపణ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఏమీ చేయలేమని ఆయన అన్నారు. "నేరగాళ్లను వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైసీపీ నేతల అదృష్టం" అంటూ రఘురామ ఎద్దేవా చేశారు. జగన్ వైఖరి రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఆయన చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు.

# పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దండి

**వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయండి**
**తొలిదశలో కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం**
**పీపీపీ విధానంలో రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ**
**జాతీయ రహదారులతో అన్ని రాష్ట్ర రహదారులు అనుసంధానం**
**త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు**
**పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :



రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, అలాగే కాకినాడ గేట్ వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని... మరోవైపు జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మన రాష్ట్ర సంపదని... వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పోర్టుల ఆపరేషన్-మెయింటెనెన్స్‌పైనా అధికారులతో చర్చించారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా...ఆ ప్రాంతానికి మరింత ఆదాయం సమకూర్చేలా ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. గిరిజన ప్రాంతాల్లో హెలీ పోర్టులు : రాష్ట్రంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం(పలాస) ఎయిర్ పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొత్తం కలిపి 20కి తగ్గకుండా, అలాగే 14 ఎయిర్ పోర్టులు ఉండేలా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి సూచించారు. పీపీపీ విధానంలో వీటిని అభివృద్ధి చేయాలన్నారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధే లక్ష్యంగా త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా హెలీ పోర్టుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

మిగతా 2లో




## నీట్ యూజీ-2025 ఆన్సర్ కీ విడుదల

**నీట్ యూజీ 2025 ప్రొవిజనల్ ఆన్సర్ కీ విడుదల**
**NTA అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో 'కీ'**
**జూన్ 3 నుంచి 5 వరకు అభ్యంతరాల స్వీకరణ**
**ప్రతి అభ్యంతరానికి రూ. 200 ఫీజు చెల్లింపు**
**సవాళ్ల పరిశీలన తర్వాత తుది 'కీ', ఫలితాలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబుతో సినీ నటుడు అక్కినేని నాగార్జున ప్రత్యేకంగా సమావేశమయ్యారు.**



**ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎంను నాగార్జున కలిశారు. తన కుమారుడు, యువ హీరో అక్కినేని అఖిల్ వివాహానికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను చంద్రబాబుకు నాగార్జున అందజేశారు.ప్రస్తుతం అక్కినేని కుటుంబంలో పెళ్లి సందడి నెలకొంది. అఖిల్ వివాహం ఈ నెల 6వ తేదీన జరగనున్న నేపథ్యంలో, నాగార్జున ప్రముఖులను స్వయంగా కలిసి వివాహ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఉండవల్లికి విచ్చేసి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఇరువురు కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నట్లు సమాచారం.**

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయండి.. ప్రధానికి 16 పార్టీలు లేఖ

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేయాలని 16 విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. దిల్లీలోని కానిస్టిట్యూషన్‌క్లబ్‌లో సమావేశమైన విపక్ష పార్టీల నేతలు ప్రధానికి లేఖ రాయాలని నిర్ణయించారు. అనంతరం కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన-యూబీటీ ఎంపీల సంతకాలతో ప్రధానికి లేఖ రాశారు.కరుణానిధి జయంతి సందర్భంగా సమావేశానికి హాజరుకాలేకపోయిన డీఎంకే ఎంపీలు లేఖపై సంతకాలు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్, సీపీఎం, ఏయూఎంఎల్, ఆరెస్పీ, వీసీకే, కేరళ కాంగ్రెస్, ఎండీఎంకే, సీపీఐఎంల్ పార్టీ ఎంపీలు కూడా



లేఖపై సంతకాలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ విపక్ష నేతల సమావేశానికి గైర్హాజరైంది. కానీ నేరుగా ప్రధాని మోదీకి లేఖ రాస్తామని తెలిపింది.పహల్గాం దాడిపై ప్రత్యేక పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని లేఖలో ఎంపీలు డిమాండ్ చేశారు. ఇండి కూటమిలో భాగమైన ఎన్‌సీపీ ఈ సమావేశానికి దూరంగా ఉంది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై వివరించేందుకు అఖిలపక్ష ఎంపీలు వివిధ దేశాలకు వెళ్లినందున వారు తిరిగి వచ్చిన తర్వాత జూన్‌లోనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని తృణమూల్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది.



# చంద్రబాబుపై 24 కేసులు.. సీఎంను నడి రోడ్డుపై కొడతారా?

**పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?**
**కోర్టుల అధికారం పోలీసులు తీసుకొంటున్నారు..**
**పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?**
**నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు?**
**తెనాలిలో పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలకు వైయస్ జగన్ పరామర్శ**

ప్రజాభూమిప్రతినిధి,తెనాలి: -
నడిరోడ్డుపై దళిత, ముస్లిం యువకులను కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని ఆయన నిలదీశారు. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయని, చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా? అని ప్రశ్నించారు. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా? పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం తెనాలిలో పర్యటించిన ఆయన.. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడి యాతో మాట్లాడారు. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అదుపు తప్పిపోతే పోలీసు వ్యవస్థ ఎంతగా దిగజారిపోతుందని చెప్పడానికి నిదర్శనం ఈ రోజు తెనాలిలో కనిపిస్తోంది. ఎలాంటి దారుణ మైన పరిస్థితులు ఉన్నాయంటే.. ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంఘటనలు గమనిస్తే..ప్రతి సంఘటనలో ఏ రకంగా చంద్ర బాబు, ఆయన పార్టీ రెడ్‌బుక్ రాజ్యాంగం తీసు కు వచ్చి పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తు న్నారు. తనకు వ్యతిరేకంగా గొంతు వినిపిస్తే ఆ గొంతు అనగదొక్కే కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు దగ్గరుండి వైయస్ఆర్‌సీపీకి

మిగతా 2లో

ప్రజాభూమి


## పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దండి

మొదటిపేజీ తరువాయి

శరవేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంమచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తి కాగా వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటి దశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్ వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అలాగే జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలియజేశారు.

# సంపాదకీయం

## భూకంపం వేళ అంతరిక్షంలో శాటిలైట్లకు ఏమవుతోంది?



భూమిపై ఒక ప్రాంతంలో భూకంపం చోటు చేసుకుంటే సదూర తీరాన.. భూమితో ఏ మాత్రం సంబంధం లేని అంతరిక్షం లోని శాటిలైట్లకు ఎఫెక్టు ఉంటుందా? అంటే.. అవునని చెబుతున్నారు జపాన్ శాస్త్రవేత్తలు. ఇప్పటివరకు అంచనా లేని సరికొత్త విషయాల్ని వెల్లడిస్తూ సర్ ప్రైజ్ కు గురి చేస్తున్నారు. భూకంపం ధాటికి సదూరన ఉన్న శాటిలైట్లు తీవ్ర ప్రభావానికి గురవుతున్నాయన్న కొత్త విషయం వెలుగు చూసింది.భూకంపం ధాటికి భూకంప కేంద్రానికి కొన్ని వందల కిలోమీటర్ల దూరాన ఉండే భవనాలు.. నిర్మాణాలు పేకమేడల్లా కదిలిపోవటం తెలిసిందే. కానీ.. ఆకాశంలో ఉన్న శాటిలైట్ల మీద కూడా భూకంపాల తీవ్రతకు గురవుతున్న విషయం తాజా పరిశోధనలో గుర్తించారు. భౌతికంగా భూమితో అనుసంధానం కాని శాటిలైట్లకు భూకంప పర్యవసనాలకు మధ్య ఉన్న లింకుపై తొలిసారి పరిశోధనలు చేపట్టారు. జపాన్ లోని నగోయా విశ్వవిద్యాలయంలోని సైంటిస్టుల టీం చేసిన ఈ రీసెర్చ్ వివరాల్ని ఎర్త్.. ప్లానెట్స్.. స్పేస్ జర్నల్ లో పబ్లిష్ అయ్యాయి.తమకున్న సందేహాల్ని తీర్చుకోవటానికి వీలుగా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టంలోని 4500లకు పైగా రిసీవర్ల ద్వారా సమగ్ర సమాచారాన్ని తెప్పించుకొని ఆ డేటాను విశ్లేషించారు.

రెండు భూఫలకాల కొనల వద్ద రాపిడి.. ఆ రెండు ఢీ కొనే సందర్భాల్లో భూకంపం వస్తుందన్న విషయం తెలిసిందే. అయితే.. ఈ సందర్భంగా భూతల వనరులు మాత్రమే ప్రభావితం అవుతాయన్న భావనకు భిన్నంగా అంతరిక్షం లోనూ ప్రభావం ఉంటుందా? అన్న ప్రశ్నకు సమాధానం వెతికే ప్రయత్నం చేశారు.ఇందులో భాగంగా చేసిన పరిశోధనల్లో వెల్లడైన ఆశ్చర్యకరమైన అంశం ఏమంటే.. 2024 జనవరి ఒకటిన జపాన్ లోని ఇషికావా ప్రిఫెక్చర్ లోని నోటో ద్వీపకల్పంలో రిక్టార్ స్కేల్ మీద 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఆ సమయంలో ఆకాశంలోని సంక్లిష్టమైన ధ్వని తరంగాలు దూసుకెళ్లాయి. ఇవి భూమి నుంచి ఆకాశంలో 60 నుంచి వెయ్యి కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించింది. అక్కడి ఎలక్ట్రాన్లతో నిండిన వాయువులను ఈ ధ్వని తరంగాలు విపరీతంగా ప్రేరేపించాయి. ఈ వాయువులు కింది పొర అయిన థర్మోస్పియర్ వాతావరణంలోకి కొంత శక్తిని విడుదలచేసినట్లుగా గుర్తించారు. ఈ కారణంగా థర్మోస్పియర్ ఆవరణలో స్థిరంగా ఉన్న శాటిలైట్లపై ఈ అదనపు శక్తి ప్రతికూల ప్రభావాన్ని చూపటం.. దీంతో అక్కడి శాటిలైట్ల నుంచి భూమి మీదకు జరగాల్సిన కమ్యూనికేషన్ సిగ్నళ్ల ప్రసరణ వేగంలో మార్పుల్ని గుర్తించారు. సిగ్నళ్లు ఆలస్యంగా రావటంతో పాటు.. సిగ్నళ్ల సాంద్రత సైతం తగ్గిన విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. భూకంపం చోటు చేసుకున్నప్పుడు కేవలం పది నిమిషాల వ్యవధిలోనే ధ్వని తరంగాలు ఐనో ఆవరణను చేరుతున్న విషయాన్ని గుర్తించారు.దీన్ని శాస్త్రవేత్తలు ఎలా వర్ణిస్తున్నారంటే.. నిశ్చలంగా ఉండే కొలనులో రాయి విసిరితే ఎలా అయితే వలయాకార అలలు ఏర్పడతాయో.. అలానే ధ్వని తరంగాలు ఐనోస్ఫియర్ లోకి వెళుతున్నాయి. ఇప్పటివరకు ఉన్న అంచనా ప్రకారం భూకంపం చోటు చేసుకున్నప్పుడు భూఫలకాలు ఢీ కొన్న ఒక ప్రాంతంలోనే ధ్వని తరంగాలు ఉద్భవిస్తాయన్న భావన ఉండేది. అయితే.. అందుకు భిన్నంగా జపాన్ లోని నోటో ద్వీపక ల్పభూకంప ఘటనలో 150 కిలోమీటర్ల పొడవునా రెండు భూఫలకాలు ఢీ కొన్న చోట్ల నుంచి ధ్వనితరంగాలు పుట్టుకొచ్చాయని గుర్తించారు.

దీని కారణంగా శాటిలైట్ల నుంచి ప్రసారాల నాణ్యత తగ్గినట్లుగా గుర్తించారు. శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థలోనూ ఇబ్బందులు తలెత్తుతాయన్న విషయం తాజా పరిశోధనలో వెల్లడైంది. దీంతో.. భూకంపాల కారణంగా భూమి మీద ప్రభావితం ప్రాంతంలోనే కాదు.. అంతరిక్షం లోని శాటిలైట్ల పని తీరూ దెబ్బతింటున్న విషయాన్ని గుర్తించారు. దీనిపై మరింత అవగాహనకు ప్రయత్నిస్తున్నారు.

## చంద్రబాబుపై 24 కేసులు..సీఎంను నడి రోడ్డుపై కొడతారా?

మొదటిపేజీ తరువాయి

సంబంధించిన మాజీ మంత్రులు, నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై ఏరకంగా తప్పుడు కేసులు పెడుతున్నాడు. ఏరకంగా వాళ్లను జైళ్లలో పెడుతున్నాడు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఒక పరిపాటిగా మారిపోయిందనడానికి రాష్ట్రంలో ఈ రోజు జరుగుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగం మన కళ్లెదుటే కనిపిస్తున్న సత్యం. ఆ రకంగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నీవు ఉపయోగించుకోవడంతో పోలీసు వ్యవస్థ అదుపుతప్పితే ఎలాంటి వికృతరూపం దాల్చుతుందని చెప్పడానికి నిదర్శనం ఈ రోజు తెనాలిలో జరిగిన ఘటనే సాక్ష్యం. రాష్ట్రంలో ఇంతటి భయానక పరిస్థితుల మధ్య..తెనాలిలో ఏం జరిగింది. ఎందుకింత అన్యాయమైన ఘటన జరిగిందో తెలుసుకునేందుకు అందరం కలిసికట్టుగా వెళ్లాం.పోలీసుల చేతిలో దెబ్బతిన్న రాజేష్ అనే పిల్లాడు, మరో పిల్లాడు చేబ్రోలు జాన్ విక్టర్, ఇంకో పిల్లాడు కరిముల్లా..వీరు దళితులు, మైనారిటీ వర్గానికి చెందిన అణగారిన వర్గాలకు చెందిన వారు. ఒకసారి ఘటన ఎలా జరిగిందో గమనించండి.రాకేష్ అనే పిల్లాడు తెనాలిలో ఉండడు. జూమాటో కంపెనీలో హైదరాబాద్‌లో పని చేస్తుంటాడు. వీళ్లంతా యంగ్ స్టర్స్, చిన్నతనంలో ఏదో పాత గొడవల నేపథ్యంలో ఉన్న కేసుల మధ్య ఈ పిల్లాడికి సంబంధించిన ఒక పాత కేసులో వాయిదా కోసం ఈ పిల్లాడు తెనాలికి వచ్చాడు. ఈ పిల్లాడిని చూడటానికి ఇతని ఫ్రెండ్స్ వచ్చారు. ఇతడు కూడా పాలిటెక్నిక్ మెకానిక్ చదివాడు. ఇతన్ని చూడటానికి వచ్చిన ఫ్రెండ్స్ కూడా ఇక్కడ ఉండరు. మంగళగిరి నుంచి జాన్ విక్టర్ వచ్చాడు.జాన్ విక్టర్ అనే పిల్లాడు జూనియర్ అడ్వకేటు, బార్ కౌన్సిల్‌లో రిజిస్ట్రర్ అయ్యాడు. రాకేష్‌ను చూడటానికి తెనాలికి వచ్చాడు. అతని వెంటా కరిముల్లా అనే 21 ఏళ్ల యువకుడు వచ్చాడు. ఇతడు మెకానిక్. ఈ ముగ్గురు వచ్చే సమయానికి ఇదే ఐతానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అదే సమయంలో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితోనో గొడవ పడుతున్నాడు. వీళ్ల ఏరియాకు వచ్చి ఎవరో ముక్కుముఖం తెలియని వ్యక్తి గొడవ పడుతుంటే..వీళ్లు ఇన్వాల్వ్ అయి ఆ గొడవను ఆపే ప్రయత్నం చేశారు. ఇదే వాళ్లు చేసిన తప్పు.

జాన్ విక్టర్‌కు చెందిన బైక్ కీస్ సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ లాక్కునే కార్యక్రమం చేశాడు. ఫోన్ కూడా లాక్కునే కార్యక్రమం చేశాడు. మా కీస్, ఫోన్ ఎందుకు తీసుకున్నారని చెప్పి వాటిని వెనక్కి లాక్కున్నారు. అంతటితో ఆ కార్యక్రమం అయిపోయింది. ఎవరి దారికొద్ది వాళ్లు వెళ్లిపోయారు.జాన్ విక్టర్ కరిముల్లాతో కలిసి మంగళగిరికి వెళ్లిపోయాడు. రాకేష్ కూడా తన ఇంటికి వెళ్లిపోయాడు. ఇది జరిగింది ఏప్రిల్ 24వ తేదీ. మళ్లీ మరుసటి రోజు ఏప్రిల్ 25వ తేదీ ఎంతటి దారుణం జరిగిందో గమనించండి. ఇదే కానిస్టేబుల్, ఈయనతో పాటు మరో కొందరు కానిస్టేబుల్స్ ఏకంగా మంగళగిరికి వెళ్లి జూనియర్ అడ్వకేట్ విక్టర్‌ను, కరిముల్లాను బైక్‌ల్లో కొట్టుకుంటూ తీసుకువచ్చారు. ఆ రోజు రాత్రింతా తెనాలి టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో కొట్టారు. ఆ తరువాత ఏప్రిల్ 26వ తేదీన స్టేషన్‌కు దగ్గర్లో ఉన్న రోడ్డుపైకి తీసుకువచ్చి మళ్లీ కొట్టారు. రోడ్డు మీద షేమింగ్ చేస్తూ..వీళ్ల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ రోడ్డుపై పోలీసులు కొట్టారు. ఈ ఘటనలో తెనాలి టూ టౌన్ సీఐతో పాటు పక్కనే ఉన్న మరో పోలీసు స్టేషన్ సీఐ కూడా వీళ్లను కొట్టారు. ఆ రోజు అతికిరాతకంగా, నడిరోడ్డుపై వీళ్ల పరువు ప్రతిష్టలు తీస్తూ పోలీసులు కొట్టిన తీరు అంటూ ఘటనకు సంబంధించిన ఫోటోలు, కాళ్లకు తగిలిని బొబ్బలను మీడియాకు



చూపించారు.ఆ తరువాత మరుసటి రోజు 27వ తేదీ మళ్లీ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఐతానగర్‌లోని ఇంకో రోడ్డు సెంటర్‌లోకి తీసుకెళ్లి పట్టపగలే రెండోసారి అతి కిరాతకంగా కొట్టారు. అంతేకాదు మూడు రోజులుగా వీరు పోలీసుల అదుపులోనే ఉన్నారు. వీళ్లను నడిరోడ్డుపైకి తీసుకువచ్చి విక్టర్ జేబులో ఒక కత్తి పెట్టి ఇద్దరు వీఆర్‌వోలను పిలిచి మరణాయుధం విక్టర్ జేబులో ఉన్నట్లు పంచనామా రాయించారు. మరుసటి రోజు ఏప్రిల్ 28వ తేదీ వీళ్లను కోర్టులో హాజరు పరిచారు.

ఇంతదారుణం వాళ్లను కొడితే కాళ్లకు బొబ్బలు పోయాయి. అయితే డాక్టర్ దగ్గర ఎలాంటి దెబ్బలు తగులేదని చెప్పి సర్టిఫికెట్ తీసుకొని కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు కొట్టారని, గాయాలు ఉన్నాయని జడ్జిగారికి చెబితే మళ్లీ ఎస్పీ ఆఫీస్‌కు తీసుకెళ్లి కరెంట్ షాక్ ఇస్తామని పోలీసులు బెదిరించారు. మనం ఏ సమాజంలో ఉన్నామని అడుగుతున్నాను. కోర్టులో ప్రవేశపెట్టే ముందు వీళ్ల ముగ్గుర్నీ ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చింది? తనను పోలీసులు కొట్టారని, గాయాలు కూడా ఉన్నాయని, వీరు పదే పదే గాయాలు చూపుతూ డాక్టర్లను అడిగితే వారెందుకు నోట్ చేయలేదు? ఇన్ని గాయాలు కనిపిస్తున్నా వారు ఎందుకు నోట్ చేయలేదంటే.. మెడికో లీగల్ కేసు అవుతుందనే భయంతోనే. మెడికో లీగల్ కేసు కాకుండా పోలీసులు డాక్టర్‌ను బెదిరించైనా ఉండాలి లేదా ప్రలోభాలకు గురిచేసైనా ఉండాలి. ఏప్రిల్ 26వ తారీఖున నడిరోడ్డుపై ఈ ముగ్గుర్నీ ఇలా కొడుతుంటే నెల రోజుల తర్వాత ఈ వీడియో బయటకొచ్చింది. వీడియో రికార్డు చేసింది కూడా పోలీసులే. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను జీర్ణించుకోలేక మంచి వారైన పోలీసులు ఈ వీడియోను విడుదల చేయడం జరిగింది. ఒకవైపు న చట్టాలను ఉల్లంఘించి అపహాస్యం చేసింది పోలీసులే. మరోవైపున పోలీసులే వీరిని అభాసుపాలు చేస్తూ వీరి కుటుంబ గౌరవాలను మంట కలుపుతూ చెయ్యకూడని పనులున్నీ చేసి వీరి మీద రౌడీ ముద్ర వేస్తున్నారు. వారు చేసిన పనులను జెస్టిఫై చేసుకోవడం కోసం ఈ యువకుల మీద సంఘ విద్రోహ శక్తులుగా, నేరస్తులుగా గంజాయి బ్యాచ్ గా, రౌడీలుగా వీరి మీద ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు.ఆ పాత కేసులకీ వీటికీ ఏంటి సంబంధం. ఈ జరిగిన ఘటనకి పాత కేసులేమైనా ఉన్నాయేమో నాకు తెలియదు. ఈ ఘటన సందర్భంగా యువకులను ఇళ్ల నుంచి బలవంతంగా లాక్కొచ్చి వారిని దారుణంగా రోడ్డు మీద కొట్టి షేమింగ్ చేశారు. జరిగిన సంఘటనలను ఇలా వక్రీకరించి వ్యక్తిత్వ హననం చేస్తున్న పోలీసులను ఒకటే అడుగుతున్నా, విక్టర్ జూనియర్ అడ్వకేట్ కాదా అని అడుగుతున్నా. ఈ పాప రాకేష్ చెల్లెలు ఇంజనీర్. రాకేష్ పాలిటెక్నిక్ మెకానికల్ చదివాడు. అంటే, వీరిది చదువుకున్న కుటుంబం. చదువుకున్న కుటుంబం నుంచి వచ్చిన వారిని ఇలా రోడ్డు మీదకి తీసుకొచ్చి కొట్టి పరువు తీయడం ధర్మమేనా?

మరో వ్యక్తి కరీముల్లా. ఇతని వయసు 21 సంవత్సరాలు. ఇతని మీద ఎలాంటి కేసులు కూడా లేవు.

విక్టర్, రాకేష్, కరీముల్లా.. ఈ ముగ్గురు మీద రౌడీ షీటర్లుగా కేసు నమోదు చేసింది కూడా ఈ ఘటన జరిగిన తర్వాతనే. ఈ ఇష్యూ పెద్దదవుతుందని తెలిసిన తర్వాతనే వారి మీద రౌడీషీటర్లుగా కేసు నమోదు చేశారు.

పోలీసులు దుర్మార్గాలకు పాల్పడ్డారన్నది ఇంత ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వీరిని పరామర్శించి, జరుగుతున్న అన్యాయాల మీద సంఘీభావం తెలపడానికి ఎవరైనా వస్తే చంద్రబాబు, ఆయన ఎల్లో మీడియా, సోషల్ మీడియా.. వీరిది గంజాయి బ్యాచ్ అని, వీరు రౌడీ షీటర్లు అని వారి కుటుంబాలను రకరకాలుగా మాట్లాడుతూ పరువు తీస్తున్నారు. గతంలో కేసులు ఎవరి మీదనైనా ఉండొచ్చు. గిట్టని వారు కేసులు పెట్టి ఉండొచ్చు. చేయలేదని వీరు చెబుతుండొచ్చు. చేశారని కేసులు పెట్టిన వారు చెప్పొచ్చు. అంతిమంగా తేల్చాల్సింది కోర్టులు. కోర్టులకున్న అధికారాన్ని పోలీసులు తీసుకోవడం ధర్మమేనా అని అడుగుతున్నా? పోలీసులే అభాండాలు వేస్తారు. పోలీసులే జడ్జిమెంట్‌లు ఇస్తారు. ఇలా చేయగలిగే నైతికత పోలీసుకులకి ఉందా అని అడుగుతున్నా? ఇలా చేయడం ధర్మమేనా అని అడుగుతున్నా.లా అండ్ ఆర్డర్ పూర్తిగా కుప్పకూలిన పరిస్థితుల మధ్య చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారిన పరిస్థితుల మధ్య, స్కూళ్లు దిగజారిపోయాయి. పిల్లలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వడం లేదు. ఏడాది గడిచి పోయింది స్కూళ్లను పట్టించుకోవడం లేదు. విద్యారంగం పూర్తిగా నాశనమైపోయింది. వైద్యరంగం పూర్తిగా దివాళ తీసింది. నెట్‌వర్క్ ఆసుపత్రులకు నెలకు రూ.300 కోట్లు ఖర్చు అవుతుంది. ఏడాదిగా రూ.3600 కోట్ల బకాయిలు నెట్‌వర్క్ ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్నాయి. ఏ పేదవాడు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యసేవలు అందుకునే పరిస్థితి లేదు.

మరోవైపు వ్యవసాయం దిగజారిపోయింది. ఏ పంటకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి. రైతులకు పెట్టుబడి సాయం లేదు, ఉచిత పంటల బీమా లేదు. ఈ–క్రాప్ నాశనమైపోయింది. ఆర్‌బీకేలు నిర్వీర్యమైపోయాయి. సమయానికే రావాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ రాని పరిస్థితి. ఇంత దారుణంగా రైతుల పరిస్థితి ఉంది. ఇంకోవైపు లా అండ్‌ఆర్డర్ పూర్తిగా గాలికి ఎగిరిపోయిన పరిస్థితి. వీటి అన్నింటి మధ్య మా ప్రభుత్వం గతంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారు. మరోవైపు వీళ్లు చేస్తామని మాటిచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లు గాలికొదిలేశారు. మేనిఫెస్టోలో చెప్పిన 143 హామీలను వీళ్లు పట్టించుకున్న పాపాన పోలేదు. అందుకనే ఇలాంటి పాలనకు వ్యతిరేకంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినంగా ప్రకటించి ప్రతి నియోజకవర్గంలో ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రప్రజలందరూ కూడా గళం విప్పమని మరొక్కసారి పిలుపునిస్తున్నా..ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను..ఇలాంటి ప్రభుత్వం కొనసాగడానికి ఏ ఒక్కరికీ మంచిది కాదు. ఎంత త్వరగా ఈ ప్రభుత్వాన్ని సాగనంపితే ప్రజలు అంత సస్యశ్యామలంగా బతికే పరిస్థితి ఉంటుంది. ప్రతి ఒక్కరూ కూడా కలిసి రావాలని కోరుకుంటూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి సెలవు తీసుకున్నారు.

## నీట్ యూజీ-2025 ఆన్సర్ కీ విడుదల

న్యూఢిల్లీ:దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్ యూజీ) 2025కు సంబంధించిన ప్రొవిజనల్ ఆన్సర్ కీ విడుదలైంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) మంగళవారం ఈ 'కీ'ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చింది. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ సమాధానాలను సరిచూసుకుని, ఏవైనా అభ్యంతరాలుంటే తెలియజేయడానికి అవకాశం కల్పించారు.ఈ ఏడాది మే 4వ తేదీన నీట్ యూజీ 2025 పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ప్రొవిజనల్ ఆన్సర్ కీని అభ్యర్థులు NTA అధికారిక పోర్టల్ అయిన neet.nta.nic.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థుల సౌలభ్యం కోసం ఆన్సర్ కీ డౌన్‌లోడ్ చేసుకునేందుకు డైరెక్ట్ లింక్‌ను కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.ప్రొవిజనల్ ఆన్సర్ కీపై అభ్యంతరాలు ఉన్నవారు ఆన్‌లైన్‌లో తమ సవాళ్లను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందుకుగాను జూన్ 3వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు గడువు విధించారు.

అభ్యంతరాలు తెలిపేందుకు అభ్యర్థులు ఈ కింది పద్ధతిని అనుసరించాలి:

1. ముందుగా అధికారిక నీట్ యూజీ వెబ్‌సైట్ neet.nta.nic.in ను సందర్శించాలి.

2. హోమ్‌పేజీలో కనిపించే "డిస్‌ప్లే OMR ఆన్సర్ షీట్/ఛాలెంజ్ రికార్డెడ్ రెస్పాన్స్ అండ్ ఆన్సర్ కీ" అనే లింక్‌పై క్లిక్ చేయాలి.3. తమ అప్లికేషన్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలతో లాగిన్ అవ్వాలి.4. తర్వాత, తాము రాసిన సమాధానాలతో కూడిన OMR షీట్లను చూడవచ్చు.5. ఏ ప్రశ్నకైతే అభ్యంతరం చెప్పాలనుకుంటున్నారో, ఆ ప్రశ్నకు సంబంధించిన లింక్‌పై క్లిక్ చేయాలి.6. ప్రతి అభ్యంతరానికి రూ. 200 ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించి, రశీదును డౌన్‌లోడ్ చేసుకోవాలి.అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన తర్వాత, NTA అధికారులు అభ్యర్థులు సమర్పించిన అన్ని సవాళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఏదైనా అభ్యంతరం సరైనదని తేలితే, దానికి అనుగుణంగా నీట్ ఆన్సర్ కీని సవరిస్తారు. ఇలా ఖరారు చేసిన తుది ఆన్సర్ కీ ఆధారంగా అభ్యర్థుల ఫలితాలను సిద్ధం చేస్తారు. అయితే, తమ అభ్యంతరాలు ఆమోదించబడ్డాయా లేదా అనే విషయంపై అభ్యర్థులకు వ్యక్తిగతంగా ఎలాంటి సమాచారం ఇవ్వబడదని NTA స్పష్టం చేసింది.NTA విడుదల చేసిన అధికారిక షెడ్యూల్ ప్రకారం, నీట్ యూజీ 2025 ఫలితాలు జూన్ 14వ తేదీన ప్రకటించే అవకాశం ఉంది. తాజా సమాచారం కోసం అభ్యర్థులు ఎప్పటికప్పుడు అధికారిక వెబ్‌సైట్‌ను చూస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## నష్టం కాదు ఫలితాలే మాకు ముఖ్యం: సిడిఎస్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ:ఆపరేషన్ సిందూర్ సమయంలో కొన్ని యుద్ధ విమానాలను కోల్పోయినట్లు అంగీకరించిన కొద్ది రోజులకే, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నికార్సయిన సైనిక దళాలు ఎదురుదెబ్బలు లేదా నష్టాల వల్ల ప్రభావితం కావని ఆయన స్పష్టం చేశారు. యుద్ధంలో నష్టాల కంటే ఫలితాలే ముఖ్యమని నొక్కిచెప్పారు. సావిత్రిబాయి ఫులే పుణే విశ్వవిద్యాలయంలో 'భవిష్యత్ యుద్ధాలు – యుద్ధరీతులు' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇస్తూ జనరల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "వృత్తిపరమైన దళాలు ఎదురుదెబ్బలు లేదా నష్టాల వల్ల ప్రభావితం కావని నేను భావిస్తున్నాను. యుద్ధంలో ఎదురుదెబ్బలు తగిలినప్పటికీ, మనోధైర్యం ఉన్నతంగా ఉండటం చాలా ముఖ్యం. పరిస్థితులకు తగ్గట్టుగా మారగలగడం అనేది వృత్తిపరమైన సైనిక శక్తికి ముఖ్యమైన లక్షణం. ఏం తప్పు జరిగిందో అర్థం చేసుకోగలగాలి, తప్పును సరిదిద్దుకుని మళ్ళీ ప్రయత్నించాలి. భయంతో కూర్చోకూడదు" అని అన్నారు.మే 10వ తేదీన అర్ధరాత్రి ఒంటి గంటకు దాడులు ప్రారంభం అయ్యాయని, 48 గంటల్లో భారత్‌ను మోకరిల్లేలా చేయాలనే ఉద్దేశంతో పాకిస్థాన్ తొలుత ఈ దాడులను చేపట్టిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదేపదే ఉల్లంఘించడం, కవ్వింపు చర్యలకు పాల్పడడం వంటి రెచ్చగొట్టే చర్యల ద్వారా భారత్‌తో యుద్ధ తీవ్రతను పెంచడానికి కారణమైందన్నారు. నిజానికి భారత ఆర్మీ ఉద్దేశం మాత్రం పాక్, పీఓకేలో గల ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడమేనని, దాన్ని సాధించామని పేర్కొన్నారు. ఉగ్రమూకల ఏరివేత 48 గంటల పాటు కొనసాగుతాయని పాక్ భావించిందని, ఈ ఆపరేషన్ దాదాపు 8 గంటల్లో ముగిసిపోయిందని చెప్పారు.

'పహల్గాం ఉగ్రదాడి వల్లే'

ఈ యుద్ధానికి ప్రధాన కారణం పహల్గామ్ ఉగ్రవాద దాడేనని అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఉగ్రవాద దాడులకు ఎలాంటి హేతుబద్ధత లేదని, దాన్ని యుద్ధంగా పరిగణించలేమని తేల్చి చెప్పారు. భారత్‌ను రక్తసిక్తం చేయాలని పాక్ నిర్ణయించిందన్నారు. 1965లో జుల్ఫికర్ అలీ భుట్టో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రసంగిస్తూ భారత్‌పై 1,000 సంవత్సరాల యుద్ధాన్ని ప్రకటించాడని గుర్తు చేసుకున్నారు."ప్రొఫెషనల్ మిలిటరీ దళాలు ఎదురుదెబ్బలు లేదా నష్టాల వల్ల ప్రభావితం కావు. పాకిస్థాన్ నుంచి ప్రాయోజిత ఉగ్రవాదం ఆగిపోవాలి. భారత్ ఉగ్రవాదం, అణు బ్లాక్ మెయిల్ నీడలో జీవించదు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత సాయుధ దళాలు తమ స్థాయిని పెంచుకున్నాయి. పహల్గాం ఉగ్రవాద దాడికి కొన్ని వారాల ముందు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ భారత్, హిందువులపై విషం కక్కారు" అని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

## కంబాలకొండ అభయారణ్యాన్ని సందర్శించిన ఎంపీ శ్రీభరత్

### సింగపూర్ మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను సమీక్ష

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం లోని కంబాలకొండ అభయారణ్యాన్ని పార్లమెంట్ సభ్యుడు శ్రీ మత్తుకుమిల్లి శ్రీభరత్ గారు సందర్శించారు. సింగపూర్‌కు చెందిన మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధులు కూడా ఈ సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయారణ్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ శ్రీభరత్ సమీక్షించారు. మాండై ప్రతినిధులకు కంబాలకొండ లో జరుగుతున్న పర్యావరణ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి, తదితర కార్యక్రమాల గురించి వివరించారు. అభయారణ్యం పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధిపై మాండై ప్రతినిధులు పలు విలువైన సూచనలు చేశారు. ఈ సూచనలను ఎంపీ శ్రీభరత్ సహా ఫారెస్ట్ మరియు జూ అధికారులు గమనించారు. ఈ సందర్శనలో విశాఖ ఫారెస్ట్ శాఖ అధికారులు, జూ అధికారులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటకాన్ని పురోగతి దిశగా తీసుకెళ్లే విధంగా కంబాలకొండ అభివృద్ధి కొనసాగుతుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

## జగనే పెద్ద వెన్నుపోటు దారుడు: జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను అని రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వైసిపికి వెన్నుపోటు దినం నిర్వహించే నైతిక హక్కు లేదు. జగనే పెద్ద వెన్నుపోటు దారుడు అని పేర్కొన్నారు శివ కుమార్ కి వెన్నుపోటు పొడిచి పార్టీ ని జగన్ తీసుకున్నాడు. బాబాయ్య కి గొడ్డలి పోటు పొడిచి ఇప్పుడు వెన్నుపోటు దినం నిర్వహిస్తావా? అని ఎద్దేవా చేశారు సొంత చెల్లికి, తల్లికి వెన్ను పోటు పొడిచింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. వైసిపి హయంలో రాష్ట్రం సర్వనాశనం అయింది

పెన్షన్ 4 వేలు చేసింది కూటమి ప్రభుత్వం కదా? వైసిపి హయంలో 1000 పెంచడానికి 5 ఏళ్ల సమయం తీసుకున్నారు అని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ అమలు చేశాం అన్నదాత సుఖీ భవ, తల్లి కి వందనం, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం అని చెప్పారు. అమరావతిని సర్వనాశనం చేశారు మూడు రాజధానులు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టారు .సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. ఇప్పటికే 70 శాతం హామీలు అమలు చేశాం అని తెలిపారు. రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ

జగన్ అధికారంలోకి రావడంతోనే విధ్వంసంతో పాలన మొదలుపెట్టాడు . ఆపాలనను చూసి రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందు రాలేకపోయారు. చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసినప్పుడు 100 దేశాలలో నిరసన తెలిపారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి విధ్వంసం తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయాడు. వాలంటీర్లు నియామాకం చేసి వాళ్ళ భవిష్యత్తు మీద దెబ్బ కొట్టాడు వారు ఎక్కడ ఉద్యోగం చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో ఏదైనా సంఘటన జరిగితే గద్దలాగా వాలిపోదామని ఎదురుచూసే వ్యక్తిత్వం జగన్ ది అని మండిపడ్డారు. నేను నా అనే ధోరణితో వైసిపి కార్యకర్తలు కూడా రోడ్డుమీద పడితే పరిస్థితికి తీసుకొచ్చాడు జగన్ అని అన్నారు.

## ఇంటి వద్దనే 17286 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ

### జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



జిల్లా వ్యాప్తంగా 19 మండలాల పరిధిలో 65,863 మంది 65 ఏళ్లు నిండిన, దివ్యాంగులకు , బెడ్ రీడెన్ రేషన్ కార్డు దారులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. మంగళవారం లాలా చెరువు, దివాన్ చెరువు గ్రామాల్లో ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పలువురు 65 ఏళ్లు నిండిన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన ఆదేశాలు మేరకు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ చెయ్యడం ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. రేషన్ డీలర్లు ఆధ్వర్యంలో ఇంటి వద్దకు వెళ్ళి రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి 5 వ తేదీ వరకూ ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా అందచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 871 చౌక ధరల దుకాణాల డీలర్లు ఆధ్వర్యంలో 5,64,994 మంది రేషన్ కార్డు దారులు ఉండగా వారిలో పై పేర్కొన్న కేటగిరీలో 65,863 మంది ఉన్నారని తెలిపారు. గత మూడు రోజులుగా 17286 బియ్యం, 16483 షుగర్, 1512 కందిపప్పు అందచెయ్యాడం జరిగిందన్నారు. రానున్న రెండు మూడు రోజులలో పూర్తి స్థాయిలో పంపిణి చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. రాజమండ్రి డివిజన్ లో 489 రేషన్ షాపులలో 36,879 రేషన్ కార్డులు, కొవ్వూరు డివిజన్ లో 28,984 రేషన్ కార్డులు ఈ కేటగిరీ లో ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాణి సుస్మిత, డీలర్, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## గైట్ కాలేజీలో బీటెక్ స్టూడెంట్ పరుచూరి ప్రగతి సూసైడ్....

### కాదు కాదు తన బిడ్డను గైడ్ కాలేజీ యాజమాన్యమే కొట్టి చంపింది..

### ప్రగతి తండ్రి ఆరోపణ...

### నిజాలు నెగ్గు తేల్చ వలసిన బాధ్యత పోలీసులదే..

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజానగరం సమీపంలోని గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ( గేట్ ) గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ( జి జి యు) లో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న పరుచూరి ప్రగతి (19) వసతిగృహ గదిలో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. మృతురాలు నెల్లూరు జిల్లా నర్సాపురం మండలం గుడ్లూరుకు చెందినదిగా పోలీసులు తెలిపారు. సంఘటనా సమయంలో వసతిగృహంలో ప్రగతి ఒక్కత్తే ఉందని రూమ్మేట్స్ బి.టెక్ రెండో సంవత్సరానికి చెందిన వారు కావడంతో వారింకా వసతిగృహానికి రాలేదు. సోమవారం నుంచి సెకండ్సమ్కు సంబంధించిన తరగతులు ప్రారంభంకావడంతో ప్రగతి స్వగ్రామం నుంచి ఆదివారమే వసతిగృహానికి చేరుకుంది. మొదటి సెమ్లో నాలుగు పరీక్షలు ఫెయిల్ అయ్యానని, దాంతో మానసికంగా ఆందోళనగా ఉందని, అంతేగాక ఒంటరితనం ఫీలవుతున్నానని తల్లిదండ్రులను జాగ్రత్తగా ఉండమని రాసిన ఆత్మహత్య లేఖ సంఘటనా స్థలంలో లభించిందని సీఐ ఎస్. ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు. వసతిగృహంలోని పక్కగదిలో ఉంటున్న స్నేహితులు తరగతులకు వెళ్ళగా ప్రగతి తాను బయటకు కనిపించకుండా దుప్పటి అడ్డుగా ఏర్పాటు చేసుకొని బట్టలు ఆరేసుకునే హుక్కుకు చున్నీని బిగించుకుని ఉరివేసుకుందని పోలీసులు తెలిపారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందించామని వారు వస్తున్నారని పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు వచ్చిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టంకి రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ తరలించారు. కాగా పరుచూరి ప్రగతి తండ్రి కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ తన బిడ్డ ఎట్టి పరిస్థితుల్లోని ఆత్మహత్య కోదని ఆమెను కొట్టి కొట్టి చంపి ఉరిపోసుకున్నట్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఆమె శరీరంపై ఎన్నో దెబ్బలు ఉన్నాయన్నారు. తన బిడ్డ మృతికి గైట్ కాలేజీ యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. తన బిడ్డ శరీరంపై ముఖంపై చేతులపై దెబ్బలు ఉన్నాయని ఆయన కన్నీరు కారుస్తూ వెల్లడించారు. ఈ సంఘటనపై ప్రభుత్వం తమ కుటుంబానికి న్యాయం చేయాలని గైట్ కాలేజీలో ఆరోజు ఏమి జరిగిందో పూర్తిగా పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలని తండ్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తన బిడ్డకు పట్టిన గతి మరి ఏ బిడ్డకు కూడా పట్టకూడదని ఆయన ఆవేదంతో తెలిపారు. తమ ఇంటి నుండి ఆదివారం తీసుకుని వచ్చి గైట్ కాలేజీలో విడిచి పెట్టి వెళ్ళామని ఇంతలోనే అంత అగత్యం చేసుకోవాల్సిన అవసరం తన బిడ్డకు లేదని ప్రగతి తండ్రి ఆరోపించారు.

## గాజువాకలో రాజీవ్ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన నగర మేయర్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి





గాజువాక ప్రాంత ప్రజలు ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా ఉండేలా క్రీడలను ప్రోత్సహిస్తూ ,క్రీడాకారులకు, ప్రజలకు అనుకూలంగా అన్ని హంగులతో 65 వ వార్డు వికాస్ నగర్ గల రాజీవ్ క్రీడా ప్రాంగణంలో రాజీవ్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, కళాక్షేత్రం 9 కోట్ల రూపాయల జీవీఎంసీ సాధారణ నిధులు, శాప్ నిధులతో అభివృద్ధిపరిచి గాజువాక ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచడమైనదని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం. భరత్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు ,65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు తో కలిసి రాజీవ్ క్రీడా ప్రాంగణంలో అభివృద్ధి పరిచిన రాజీవ్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ లను పునః ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవం చేసి రాజీవ్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ కోర్టు ను ప్రారంభించి అందరూ కలిసి బ్యాడ్మింటన్ గేమ్ ను ఆడి అందరికీ స్ఫూర్తినిచ్చారు.

అనంతరం ప్రాంగణంలో అభివృద్ధి పరిచిన శ్రీ రాజరాజేశ్వరి కళాక్షేత్రం నందు సమావేశ సభను నిర్వహించారు. ఈ సభలో ముందుగా మేయర్ మాట్లాడుతూ గాజువాక పారిశ్రామిక ప్రాంతం అయినందున ప్రజలకు ఆహ్లాదకరంగా, ఆరోగ్యపరంగా, వినోదాత్మకంగా క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్ది క్రీడలకు సంబంధించిన బ్యాడ్మింటన్ కోర్టులను, స్విమ్మింగ్ పూల్ ను, కళాక్షేత్రమును , వ్యాయామం కొరకు వాకింగ్ ట్రాక్ ను జీవీఎంసీ 9 కోట్ల నిధులతో అభివృద్ధిపరిచి గాజువాక ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచిందని, ఈ క్రీడా ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, నిత్యం వినియోగించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు అందరూ దోహదపడాలని మేయర్ తెలిపారు. ఈ ప్రాంగణంలో నిర్వహణను క్రీడాకారులే ఒక సొసైటీగా ఏర్పడి దీన్ని ఎటువంటి ఆటంకం లేకుండా బాధ్యతతో నిర్వహించుకోవాలని ప్రజలకు క్రీడాకారులకు మేయర్ సూచించారు. గాజువాక ప్రాంతంలో ప్రజల కొరకు క్రీడలను ప్రోత్సహిస్తూ మరిన్ని స్టేడియంలను జీవీఎంసీ అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉందని , మేయర్ గా తన సహకారం ఉంటుందని, అందుకు ప్రజలు క్రీడలపై మక్కువ పెంచుకొని ఆరోగ్య పరిరక్షణ దిశగా ఈ క్రీడా ప్రాంగణాన్ని వినియోగించుకోవాలని మేయర్ తెలిపారు. అనంతరం విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరద్ మాట్లాడుతూ ఇటువంటి మంచి స్టేడియం గాజువాక ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉన్నందుకు ఆనందం వ్యక్త పరుస్తూ , ఈ ప్రాంగణంలో త్వరలో పికిల్ బాల్ కోర్టు కూడా ఇక్కడ ఏర్పాటు చేయాలని మేయర్ కు సూచించారు. సమాజంలో ప్రజలు సెల్ ఫోన్ కు అంకితమైపోయి నడకకు, వ్యాయామానికి, మానసిక ప్రశాంతత కు,ఆరోగ్య రక్షణకు, శారీరక శ్రమకు దూరమైపోయి అనారోగ్యానికి గురవుతున్నారని , ఇకపై ఇటువంటి క్రీడా ప్రాంగణంలో మానసిక ఉల్లాసంతో ,శారీరక శ్రమతో క్రీడలను అలవరచుకుంటూ, తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలపై ప్రోత్సాహాన్ని చూపించాలని, ఆరోగ్యానికి క్రీడలు చాలా దోహదపడతాయన్నారు. ఈ క్రీడా ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఈ కళాక్షేత్రంలో నిర్వహించుకుంటూ ఈ ప్రాంత ప్రజలు ఆహ్లాదంగా ఆరోగ్యవంతంగా ఉంటారని కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ క్రీడా ప్రాంగణం ప్రారంభ కర్త మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు అని గుర్తు చేస్తూ, మరలా ఈ క్రీడా ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి పరిచి ప్రజలకు అందించినందుకు మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలను ప్రోత్సహిస్తూ వారిలో చరిత్రకారులను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ స్టేడియం నుండే గాజువాక ప్రాంత క్రీడాకారులు అభివృద్ధి కావాలని, రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులను వెలికి తీసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రోత్సాహకాలను క్రీడాకారుల కొరకు ప్రవేశపెడుతున్నారన్నారు. వారి ఆశయ స్ఫూర్తితో గాజువాకలో 10 స్టేడియంలను ఆదర్శనగర్ ,వడ్లపూడి, ఫార్మాసిటీ ,బిసి రోడ్ ,శీలానగర్ తదితర ప్రాంతాల్లో రాబోయే రోజుల్లో నిర్మిస్తామని అన్నారు. త్వరలోనే ఆదర్శ్ గ్రౌండ్ లో క్రికెట్ స్టేడియం ను నిర్మించి గాజువాక ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

అనంతరం డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కొరకు అత్యాధునిక వసతులతో క్రీడలను ప్రవేశ పెడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ స్టేడియంల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని , ప్రజల కొరకు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. గాజువాక ప్రాంతంలో ఇటువంటి మంచి స్టేడియం ని నిర్మించి జీవీఎంసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినందున దీన్ని నిత్యం పరిశుభ్రతతో జాగ్రత్తగా నిర్వహించుకోవాలన్నారు.

అనంతరం 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహం పాత్రుడు మాట్లాడుతూ ఈ పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల కొరకు, క్రీడాకారుల కొరకు రాజీవ్ క్రీడా ప్రాంగణాన్ని ఇండోర్ స్టేడియం ను, స్విమ్మింగ్ పూల్ ను అభివృద్ధి పరిచి జీవీఎంసీ ప్రజలకు అందించినందుకు సహకరించిన నగర మేయర్ కు, పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. జూన్ 21న జరుగనున్న 11వ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యోగాంధ్రా కార్యక్రమాలకు సిద్ధమవుతూ గాజువాక ప్రాంత నివాసి చిన్నారి బిందు శ్రీ సభలో అతిథుల ముందు యోగాసనాలను వేసి అందరికీ స్ఫూర్తిని కలిగించినందుకు గాను బిందు శ్రీ ను అభినందించి దుస్సాలులతో సత్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశాఖ అధ్యక్షులు గండి బాబ్జి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పల రమణారెడ్డి, వార్డు కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, లేళ్ల కోటేశ్వరరావు, రౌతు శ్రీనివాసరావు, బట్టు సూర్యకుమారి, రాజాన రామారావు, జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు లో నీరు & స్వచ్ఛత మిషన్ అమలుపై కేంద్ర బృందం సంతృప్తి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




జల్ జీవన్ మిషన్ లో భాగమైన నీరు %ు% స్వచ్ఛత (వాటర్ అండ్ శానిటేషన్) మిషన్ నిర్వహణ తీరు తూర్పు గోదావరి జిల్లాలో మెరుగ్గా ఉందని కేంద్ర బృందం ప్రశంసించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి, నీరు అండ్ స్వచ్ఛత మిషన్ నోడల్ అధికారి పూర్ణ చంద్ర కిషన్ అధ్యక్షతన జిల్లా నీరుఅండ్ స్వచ్ఛత మిషన్ సమావేశం స్థానిక కలెక్టరేట్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర సంయుక్త కార్యదర్శి పూర్ణచంద్ర కిషన్ మాట్లాడుతూ.. జిల్లాలో నీరు %ు% స్వచ్ఛత మిషన్ రూపకల్పన, అమలు చేస్తున్న తీరు బావుందని పేర్కొన్నారు. డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అధిక లవణీయత, నీటి ఎద్దడి గల అల్లవరం, ఉప్పలగుప్తం మండలాలలో పర్యటించి మిషన్ అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించినట్లు ఆయన చెప్పారు. అదే విషయంలో తూర్పు గోదావరి జిల్లాలో అమలు చేస్తున్న తీరు పై జిల్లా యంత్రాంగం కార్యాచరణ ప్రణాళిక అమలు సమీక్ష చేయడం జరిగింది. అటువంటి మిషన్ అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిషన్ ద్వారా మంచినీరు అందించే విషయంలో జిల్లా యంత్రాంగం సమర్థ వంతంగా పనిచేస్తోందని, అయితే నిర్వహణ ఖర్చుల విషయంలో దృష్టి సారించాలని సూచించారు. 15 వ ఆర్థిక సంఘం నిధులలో అధిక భాగం నిర్వాహణకే ఖర్చువడానికి గల కారణాలను విశ్లేషించాలని చెప్పారు. జిల్లా నీరు %ు% స్వచ్ఛత మిషన్ సమావేశాలను ప్రతినెల తప్పక నిర్వహించాలని సూచించారు. మిషన్ నిర్వహణ లోపాలను, ప్రజల సమస్యలను తెలిపేందుకు అందుబాటులో ఉన్న వివిధ మార్గాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ నీటి ఎద్దడి గల గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రజలు తమ సమస్యలు తెలిపేందుకు పి. జి .ఆర్ ఎస్. తో పాటు 1100 టోల్ ఫ్రీ నెంబర్ల వ్యవస్థ ఉన్నట్లు కేంద్ర బృందం దృష్టికి తెచ్చారు. నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో ఘన , ద్రవ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపడుతున్నట్లు తెలియజేశారు. కేంద్ర బృందంలో జాతీయ వాష్ నిపుణులు (నేషనల్ వాష్ ఎక్స్పర్ట్) అయిన బిశ్వదీప్ దాస్ సాంకేతిక అంశాలలో కొన్ని మార్పులను సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఆర్డబ్ల్యూఎస్ జీవి గిరి, జిల్లా నీరు %ు% స్వచ్ఛత కమిషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థికాభివృద్ధికి చిరునామ ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు

**నిడదవోలులో పేదింటి మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్**

**నియోజకవర్గంలో 540 మంది మహిళలు కుట్టు మిషన్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపిన మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు






ఆర్థికంగా వెనకబడిన పేదింటి మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం తద్వారా ఆర్థిక భరోసా అందించాలన్న సమున్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం నిడదవోలు మండల పరిషత్ కార్యాలయము నందు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం (టైలరింగ్) ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళామణులకు ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన కల్పించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు పనిచేస్తాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. 90 రోజులపాటు అందించే ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంచుకోవాలని తద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలని, కుట్టు మిషన్ నేర్చుకున్న ప్రతి మహిళలకు చేతి నిండా పని ఉండాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. సృజనాత్మకతకు పదునుపెడితే మహిళలకు మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి దుర్గేష్ సూచించారు. ప్రభుత్వం తరపున ప్రతి మహిళకు సరైన సహకారం, ఆసరా, భరోసా అందిస్తామని, వారి ఆదాయం పెంపుకు కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా 3 నెలల పాటు అందించే శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఈ కేంద్రాల్లో కుట్టుమిషన్ సక్రమంగా నేర్పడం, తదనుగుణంగా మహిళలు నేర్చుకోవడం ద్వారానే ప్రభుత్వ ఉద్దేశం నెరవేరుతుందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన దాదాపు 496 మందికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తే నిడదవోలులో మాత్రం తాము 540 మందికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఇంటి బాధ్యతలతో పాటు పిల్లల సంరక్షణ చేపడుతున్న మహిళలకు కుట్టు శిక్షణ నేర్చుకోవడం ద్వారా వారి ఆదాయం మెరుగుపడటమే కాక బంగారు భవిష్యత్ ను తీర్చిదిద్దుకునే అవకాశం కలుగుతుందన్నారు. భర్తకు ఆదాయంలో తోడు అందించినట్లవుతుందన్నారు. ఈ పథకం సద్వినియోగం చేసుకోవడం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మహిళలు స్వయంకృషితో తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించేందుకు దోహదపడుతుందన్నారు. రతన్ టాటా స్ఫూర్తితో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుండి ఒకరిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసి తద్వారా ఆయా కుటుంబాలను బాగు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా మంత్రి వివరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు కొయ్యే సూర్యారావు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల ఎంపీడీవోలు, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల తహిసిల్దార్లు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, నిర్వాహకులు తిరుమల్ల భాగ్యలక్ష్మీ, పెండ్యాల ఎంపీటీసీ వాకా శ్రీను, కూటమి నాయకులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, నియోజకవర్గ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే వెన్నుపోటు దినం కార్యక్రమం: పోస్టర్ విడుదల

ప్రజా భూమి, కావరపుకోట



ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గం కన్వీనర్ కంభం వి జయరాజు చెప్పారు. ఈరోజు కామవరపుకోట మండలం కొత్తూరు గ్రామంలో ఆర్ అండ్ బి బంగ్లా నందు వెన్నుపోటు దినం పోస్టర్ ని ఆవిష్కరించిన చింతలపూడి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కంభం విజయరాజు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎలక్షన్ ముందు సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మేనిఫెస్టోని డస్ట్ బిన్ లో వేసి రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసి ఎన్ని పోటు పొడిచారని రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి మరల సీఎం కావాలని కోరుకుంటున్నారని 4వ తేదీ వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు. చింతలపూడి నియోజకవర్గంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొన్నాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. వారితో పాటు కామవరపుకోట మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఆదివాసీల దీక్షలు, పోరాటాలు ప్రభుత్వాలకి కానరావా ?

## ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఆదివాసీలు ఆవేదనతో చేస్తున్న దీక్షలు, పోరాటాలు ప్రభుత్వానికి కానరావా అని ఆదివాసి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య ప్రశ్నించారుఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం సాధన కోసం ఆదివాసి జె.ఎ. సి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరహార దీక్షలు మంగళవారం 20వ రోజుకు చేరాయి. ఈ రిలే నిరాహార దీక్షలు కె.ఆర్.పురం ఐటిడిఎ పరిధిలో బుట్టాయిగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్నారు. ఈ రిలే నిరాహార దీక్షలకు మంగళవారం ముఖ్య అతిధిగా హాజరైన ముక్కయ్య మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల చట్టం తక్షణమే చేయాలని,గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చెయాలని అన్నారు.మెగా డీఎస్సీలో నోటిఫై చేసిన షెడ్యుల్ ప్రాంత పోస్టులకు ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర భారత దేశంలో అన్యాయం అయిపోతున్న ఆదివాసీలను ప్రభుత్వాలు ఎందుకు గుర్తించలేకపోతున్నాయో అర్ధకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రాంతానికి నిజమైన స్వాతంత్ర్యం రాలేదని,5వ షెడ్యూల్ ప్రాంతంలో నిజంగా స్వాతంత్ర్యం వచ్చి ఉంటే ఎందుకు ఆదివాసీలు దోపిడీలకు, అన్యాయలకు,హింసలకు, దౌర్జన్యాలకు గురవుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఆదివాసీలకు జరిగే అన్యాయ్యాల పట్ల మౌనం వీడాలన్నారు. ఈ దీక్షలో అచ్చయ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, కె.ఆర్. పురం సర్పంచ్ యు. బుజ్జి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు కుంజ కృష్ణంరాజు, తెల్లం శ్రీను,పూసం శ్రీను, కుంజ రమేష్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ తెల్లం గంగరాజు , తదితరులు పాల్గొన్నారు.

# మండల సిపిఐ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి, బుట్టాయగూడెం :




బుట్టాయిగూడెం మండల సిపిఐ పార్టీ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. బుట్టాయిగూడెం మండలం సిపిఐ పార్టీ కార్యదర్శిగా చోడెం దుర్గ, సహాయ కార్యదర్శులుగా ఉయికే చంద్రం, బేతి కిషోర్, కమిటీ సభ్యులుగా చోడెం గణేష్, కురసం సూర్యచంద్రం, మడకం దుర్గారావు, బుద్ధుల ముత్యాలమ్మ, తెల్లం మునీశ్వరరావు, తెల్లం వీరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

# గిరిజన యువ వాలంటీర్లకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు




ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల కేంద్రంలోని రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువ వాలంటీర్లకు ప్రభుత్వ పథకాలపై శిక్షణ, గిరిజన చట్టాలపై అవగాహన సదస్సును మంగళవారం సంస్థ కార్యాలయ సమావేశ మందిరం వద్ద ఒక్కరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ ఎస్ డి ఎస్ సంస్థ ఫౌండర్ & డైరెక్టర్ వి గాంధీబాబు మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే విఆర్ పురం, చింతూరు మండలంలోని 40 గ్రామాలలోని యువ వాలంటీర్లు కొత్తగా వచ్చిన వాట్స్ యాప్ ద్వారా స్కీమ్స్ కి ఎలా అప్లయ్ చేసుకోవాలో అవగాహన కలిపించుకుని, ప్రతి ఒక్కరు తమ కుటుంబాలు ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి మెగా (పి ఓ) పి ఎం యూ ఆన్ లైన్ లో ఆధార్, మరియు ఎన్ ఆర్ ఈ జీ ఎస్, తల్లికివందనం అన్నదాత సుఖీభావ, పి ఎం కిషాన్ ఎలపొందాలి, అనేవిషయాలపై శిక్షణను ఇచ్చారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన నరేంద్ర సదరం సర్టిఫికెట్ , లేట్ బర్త్ సర్టిఫికెట్ మరియు మ్యారేజ్ సర్టిఫికెట్ వాటిని ఎలపొందాలి అనేవిషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డి ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ చల్లారి సాయి చైతన్య, ఏ ఎస్ డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం జరిగాకే తరలింపులు చేపట్టాలి. ప్రజా పందా,

ప్రజా భూమి, వేలేరుపాడు



పోలవరం ప్రాజెక్ట్ కారణంగా సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మరి పలు గ్రామాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగే సురక్షిత ప్రాంతాలకు తరలింపులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పడమటమెట్ట గ్రామంలో కుంజా సత్తిబాబు అధ్యక్షతన జరిగిన పోలవరం డివిజన్ సమావేశంలో,ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, పోలవరంముంపు లో ఉన్న 41.15 కాంటూర్లోఉన్న పేరంటాలపల్లి, కాకిసనూర్, టేకు పల్లి, కాచారం,టేకూరు సిద్ధారం, ఎడవల్లి, చిట్టం రెడ్డిపాలెం, ఎర్రపాడు, బోళ్లపల్లి, కొత్తూరు, తూర్పు మెట్ట గూడెం, తదితర 14 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని, పడమర మెట్టగూడెం గ్రామాన్ని ఈ 14 గ్రామాలలో 41.15కాంటూరు లో కలపాలని, 45.72కాంటూరు లోఉన్న, కొర్రాజుల గూడెం, చాగరపల్లి, సుద్ద గుంపు, శివకాశి పురం, నాగులగూడెం,, నడిమి గొమ్ము కాలని, వసంతవాడ,మద్దిగట్ల, గుంపెనిగూడెం, పాత పూచిరాల, పూచిరాల కాలని, తదితరగ్రామాలను 41.15 కాంటూరులో తీసుకొని ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని, 41.15కాంటూరు గ్రామాలకు ఇవ్వాలిసిన పెండింగ్ బిల్లులువెంటనే చెల్లించాలని, 45.72కాంటూరుముంపు లో ఉన్న అన్ని గ్రామాల భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, మండలాన్ని యూనిట్ గా చేసి , అన్ని రకాల నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే నిర్వాసితులను తరలించాలని, బలవంతంగాతరలించాలనే ఆలోచనను విరమించు కోవాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, డివిజన్ నాయకులు సిరికొండ రామారావు,గడ్డల ముత్యాల రావు,కట్టం వీరాస్వామి, పోలవరం పార్టీ డివిజన్ కార్యదర్శి కట్టం ముత్యాల రావు,నార్లవరం ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, నార్లవరం సర్పంచ్ మడివి రంగమ్మ, తిరుమలా పురం సర్పంచ్ సోడే విజయ, కారం భాస్కర్, వూకే రవి, ఆశి లక్ష్మయ్య, వూకే బుచ్చయ్య, చిచ్చుడు రాజులు, ఊకె వెంకటరాముడు, పీసడి తమ్మయ్య, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎస్కె మున్ని పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కొర్రాజుల పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమం

ప్రజా భూమి, జీలుగుమిల్లి





ములగలంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ కొర్రాజులు పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుప్రధాన పూజారి బేతిన ఎంకన్న (పోతురాజు గణాచారి) చెప్పారు. వారం రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో గద్దె కట్టడం, పూజలు నిర్వహించడం, నిత్య దీపారాధన చేయడం, బియ్యం కోలవడం, వన దేవతలను తీసుకురావడం, నిప్పులు గుండంతో కార్యక్రమం ముగిస్తుందని చెప్పారు.వనం చుక్కమ్మ ( మహాలక్ష్మి అమ్మ తల్లి )(ఊర పోతురాజు ) జిన్నే పవన్( పాండవులు)బేతి కృష్ణ జిన్నే వెంకట్రావు (నాగేంద్ర స్వామి గణసరి(గంగానమ్మ తల్లి )వనం వీరలక్ష్మి బేతిన ధనలక్ష్మి(దుర్గమ్మ తల్లి గణసర)జమిలి నాగబాబు (పాండవులు గనాసరి) వీరితో పాటు పలువురు గణాచార్యులు ఈ కార్యక్రమంలో నిమగ్రిమ వుతారు అని చెప్పారు. ఈ వారం రోజులు పాటు గ్రామంలో ఊరేగింపులు నిర్వహిస్తామని చెప్పారు. ఊర్లో మొక్కుబడులు ఉన్నవారు, ఆయా రోజులలో ఆ ఇంటి వద్ద అమ్మవారు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని చెప్పారు. మొక్కులు తీర్చుకున్న అనంతరం అమ్మవారిని తీసుకొని వచ్చి గద్దిపై ఉంచుతామని చెప్పారు. గిరిజన సంప్రదాయం ప్రకారం ప్రతి మూడు సంవత్స రాలకు ఒకసారి కుర్రాజులు పెద్దమ్మ తల్లి జాతర నిర్వహి స్తామని చెప్పారు. దుర్గాదేవి తల్లిని పులి వాహనంపై ఉంచి గ్రామ ప్రధాన వీధులలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహిస్తామని చెప్పారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నాయక గిరిజనులు చేసుకుని ఉత్సవాలలో ప్రధానమైనది కొర్రాజుల జాతర చెప్పారు. అడవి నుండి తీసుకొచ్చే మహావృక్షాలతో నిప్పుల గుండం తయారుచేసి నిప్పుల గుండం ప్రవేశం నెరవేస్తామని చెప్పారు. ఈ నిప్పుల గుండంలో మొక్కలు మొక్కు కున్నవారు , వారు కోర్కెలు నెరవేర్చిన అనంతరం నిప్పుల గుండం ప్రవేశం చేస్తారని చెప్పారు. ఈ వారం రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించవలసి ఉంటుందని చెప్పారు. ఏ విధమైన మైలు గాలులు తగలకుండా తగు జాగ్రత్తలు ఎవరి వారే తీసుకుంటారని చెప్పారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగడం కోసం, ముందుగా గ్రామంలో తల తోరణాలు నిర్వహింప చేస్తామని, అనంతరం అమ్మవారిని ప్రతిష్టింప చేస్తామని చెప్పారు. ప్రతిష్టింప చేసి నాటి నుండి కార్యక్రమం ముగిసే అంతవరకు అంకుటిత దీక్షతో కార్యకర్తలు, కమిటీ సభ్యులు, గణాచార్యులు, గ్రామస్తుల సహకారంతో ముందుకు వెళదామని చెప్పారు. గ్రామ పెద్దలు మాజీ సర్పంచి బేతిన దుర్గయ్య, జిన్నా వెంకటేశ్వరరావు, గోపిన రాము, బేతిన ప్రభాకర్ రావు, వెంకటేశ్వరరావు, తదితరు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహింప చేస్తున్నట్టు చెప్పారు.

# ఎన్టీఆర్ క్రికెట్ టోర్నీలో ప్రథమ బహుమతి అందుకున్న విరాట్ లెవెన్ టీం

## ద్వితీయ బహుమతిని సొంతం చేసుకున్న కన్నాయి గుట్ట టీం జన కోలాహలం మధ్య బహుమతి ప్రధానోత్సవం

ప్రజాభూమి, వేలేరుపాడు




గత 45 రోజులుగా మండల కేంద్రమైన వేలేరుపాడు లో నీ ఎన్టీఆర్ క్రికెట్ స్టేడియంలో తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహించిన, ఐదు మండలాల స్తాయి క్రికెట్ టోర్నీ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సాయంత్రం అదే ప్రాంగణంలో జన కోలాహలం మధ్య జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో, టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్, ఎస్సై కెవి రామారావు, ఎక్స్ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, మండల ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు గొంది నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు నూప శ్రీరాములు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి మాచినేని సంజయ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గత నలభై ఐదు రోజులుగా నిరంతరంగా కొనసాగిన ఈ క్రికెట్ టోర్నీలో, అనేక టీములు పాల్గొనగా, ప్రథమ బహుమతిని విరాట్ 11 టీం, లీడర్ ఎర్ర మధు, టీం సభ్యులు 50వేల 116 నగదు, కప్పును అందుకున్నారు, ద్వితీయ బహుమతిని కన్నయ్ గుట్ట టీం సభ్యులు 25 వేల రూపాయలు నగదు, కప్పును టిడిపి అధ్యక్షుడు అమరవరపు అశోక్, ఎస్సై కెవి రామారావు ల చేతుల మీదుగా టీం సభ్యులు అందుకున్నారు. . ఇంకా ఈ టీముల్లో తృతీయ, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ,బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బోలర్ వంటి బహుమతులను ఆయా ప్రతిభ చూపించిన క్రీడాకారులకు వేదికను అలంకరించిన పలువురు ప్రముఖులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేసిన డీవీకే విద్యాసంస్థల చైర్మన్ దాసరి వెంకటకృష్ణ కు, ద్వితీయ బహుమతి అందజేసిన పసుపులేటి లక్ష్మయ్యకు, క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానం చేశారు.

### క్రీడలు యువతతో సహా, పలు గ్రామాల పుర ప్రముఖులకు ఎంతో దోహదపడ్డాయి .వక్తల కితాబు,

వేలేరుపాడు మండలంలో 45 రోజులుగా కొనసాగిన ఎన్టీఆర్ క్రికెట్ టోర్నీ యువతతో సహా, పలు గ్రామాల పుర ప్రముఖులకు మంచి కాలక్షేపాన్నిచ్చాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇన్ని రోజులు నిరంతరాయంగా ఈ క్రీడలను కొనసాగించిన తెలుగు యువత మండల అధ్యక్షుడు కోటిపల్లి ముత్యాలరావు ఉపాధ్యక్షులు కురుమళ్ళ సుధాకర్, తెలుగు యువత సభ్యులు చిట్టిపోతుల పోసి, బీరం అంజి బాబు, కోటిపల్లి సంతోష్, డాక్టర్ సలీం, పసుమర్తి దుర్గాప్రసాద్ల సేవలు అభినందనీయంగా పేర్కొన్నారు. వీరందరిని ప్రత్యేకంగా, వేదికను అలంకరించిన పెద్దలు సన్మానం చేశారు. ఇదే విధంగా ఈ టోర్నమెంట్ కు భోజన వసతి కల్పించిన టిడిపి అధ్యక్షుడు అమరవరం అశోకుని, మంచినీరు నిరవధికంగా అందించిన వలపర్ల శ్రీనివాసరావును, మజ్జిగను అందించిన గాదె రవిబాబును సన్మానించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మండలంలోని, పక్క మండలాల నుంచి సైతం వేల సంఖ్యలో ప్రజలు హాజరు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు చందా కనకారావు, ఐ టి డి పి జిల్లా అధ్యక్షుడు సావిలి సుభాష్ చంద్రబోస్, అధికార ప్రతినిధి అమరవరపు వెంకన్న, బిజెపి మండల కార్యదర్శి శివరాం, జనసేన నాయకులు గుండుమోగుల సత్యనారాయణ, పలు గ్రామాల నుంచి టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన ప్రధాన నాయకులంతా హాజరయ్యారు.

# “కోట” మండల టిడిపి అధ్యక్షులుగా ఏలూరి హరిబాబు!ఫలించని గంట వ్యూహాలు!

ప్రజా భూమి, కామవరపుకోట



వారాహోరీగా సాగిన కామవరపుకోట మండల టిడిపి అధ్యక్షులు ఎన్నికలలో ఎట్టకేలకు చింతలపూడి శాసనసభ్యులు శొంగా రోషన్ కుమార్ తెరదించారు.

కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా అంకాలంపాడు పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ ఏలూరి హరిబాబును ప్రకటించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్. దీంతో కామవరపుకోట మండలంలో ఇప్పటివరకు నువ్వా నేనా అన్న రీతిలో జరిగిన వాగ్వివాదంలో ఎట్టకేలకు పాత టిడిపి నెగ్గింది. కొత్త టీడీపీకి మాజీ శాసనసభ్యులు గంటా మురళీ రామకృష్ణ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. గంటా మురళీ రామకృష్ణ ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. పాత టిడిపి కి సంబంధించి కోనేరు వెంకట సుబ్బారావు ప్రాతినిధ్యం వహించి తన పంతం నెగ్గించుకున్నారు. గ్రామాలలో కూడా వేసిన కమిటీలు తిరిగి నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో కమిటీలు వేసే అవకాశం ఉంది. మాజీ శాసనసభ్యులు ఒంటెద్దు పోకడతో పాత కొత్తలో కూడా విరక్తి చెందారు. ఇవన్నీ పరిశీలించిన శాసనసభ్యులు హరిబాబుని మండల ప్రెసిడెంట్ గా ఎంపిక చేసి ప్రకటించారు. కామవరపుకోట మండలంలోని టిడిపి మరింత బల్పడే అవకాశం లేకపోలేదు. నూతన అధ్యక్షులు ఎంపికతో మండలంలో పలువురు వర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నూతన అధ్యక్షునికి పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ

## కలెక్టర్ కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




జిల్లా వ్యాప్తంగా 19 మండలాల పరిధిలో 65,863మంది 65 ఏళ్లు నిండిన, దివ్యాంగులకు , బెడ్ రీడెన్ రేషన్ కార్డు దారులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.మంగళవారం లాలా చెరువు, దివాన్ చెరువు గ్రామాల్లో ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి, దివాన్ చెరువు, లాలా చెరువు వద్ద పలువురు 65 ఏళ్లు నిండిన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన ఆదేశాలు మేరకు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ చెయ్యడం ద్వారా రేషన్ డీలర్లు ఆధ్వర్యంలో ఇంటి వద్దకు వెళ్ళి రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి 5 వ తేదీ వరకూ ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా అందచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 871 చౌక ధరల దుకాణాల డీలర్లు ఆధ్వర్యంలో 5,64,994 మంది రేషన్ కార్డు దారులు ఉండగా వారిలో పై పేర్కొన్న కేటగిరీలో 65,863 మంది ఉన్నారని తెలిపారు. గత మూడు రోజులుగా 17286 బియ్యం, 16483 షుగర్, 1512 కందిపప్పు అందచెయ్యాడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట డీలర్, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

# ప్రతిఏటా వరదల్లో మునుగుతున్నాం మమ్మల్ని ముంపు జాబితాలోకి చేర్చండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




మండలంలోని రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్ సి కాలనీ హరిజన వాడ కాలనీ మళ్ళీ వరదలు వచ్చే సమయం అతి దగ్గరలోనే ఉండటం వల్ల, గ్రామస్తులం భయాందోళనకు గురవుతున్నామని, మా ఎస్ సి కాలని గ్రామం ప్రతి ఏటా ముంపునకు పూర్తిగా గురవుతుందని, మమ్మల్ని ముంపు జాబితాలోకి చేర్చాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పలు మార్లు మండల స్థాయి నుంచి జిల్లా ఐ ఏ ఎస్ అధికారులను కలిచి మా గోడు మా బాధలు చెప్పి వినతిపత్రాలు ఇచ్చినా ఇంతవరకు మా సమస్యను పటించుకునే నాధుడే లేరని, మరో వైపు వచ్చే జులై నెలలో వరదలు వస్తాయి మళ్ళీ మూట ముల్లే అన్ని సర్దుకొని, లేదా ఇంట్లో ఉన్న సామన్లు వదిలి వెళ్ళిన రోజులు కూడా ఉన్నాయనీ, వరదలు తగ్గే వరకు 2 లేదా 3 నెలలు సొంత గ్రామాన్ని వదిలి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, కరెంట్ ఉండదు సికట్లోనే 3 నెలలు గడపవలిసి వస్తుందనీ ఆ సికట్లో ఏ విష సర్పాలు కాటు వేస్తాయో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకోని గడపవలిసి వస్తుందనీ బాధితులు వాపోతున్నారు. గతంలో అధికారుల తప్పిదం వల్లలెక్కల అవగాహన వల్ల మా ఎస్ సి కాలని గ్రామం 41.15 కాంటూర్ లెవల్ లెక్కలో లేకుండా పోయిందనీ, మా ఎస్ సి కాలని ముంపునకు గురవుతుందని అన్ని ఫొటోల ఆధారాలతో అధికారులకు వినతిపత్రం ఇచ్చిన ఏ ఒక్క అధికారి కూడా మా బాధను అర్థం చేసుకోవడం లేదనీ, ఏ అధికారి కూడా మా సమస్యను పటించుకొన్నప్పుడు మా బాధను మా ఆవేదనను ఇంకా ఎవరికి చెప్పుకోవాలి అని చింతేస్తున్నారు. ఇప్పటికైన పోలవరం ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి మా ఎస్ సి కాలనినీ సర్వే చేసి మాకు నష్టపరిహారం ఇచ్చి త్వరగా మా గ్రామానికి పునరావాసం కల్పించి మాకు అన్ని సదుపాయాలు కల్పించాలని రేఖపల్లి ఎస్ సి కాలని వాసులు పేర్కొన్నారు.

ప్రజాభూమి



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం

## ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు

## మజ్జిగ దాత అమెరికా దేశం కాలిఫోర్నియా కు చెందిన బృగుమళ్ళ వందన

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రతి రోజు బాటసారిలకు, వాహన శోధకులకు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 82 రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈరోజు అమెరికా వాస్తవ్యులు బృగుమళ్ళ వందన పుట్టినరోజు సందర్భంగా వారి భర్త సతీష్ , కుమార్తె సహస్ర కుమారుడు వంశీ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈరోజు 20వేల మైళ్ళు దూరంలో ఉన్న అమెరికా లోని కాలిఫోర్నియాకు చెందిన బృగుమళ్ళ వందన పుట్టినరోజు సందర్భంగా వారి భర్త సతీష్ వారి కుటుంబం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారని ఎక్కడో వేల కిలోమీటర్లు ఉద్యోగాలు చేసుకుంటున్న తమ మాతృదేశంపై ప్రేమతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వందన సతీష్ కుటుంబాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని కొత్త కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి రామానుజ, బొండాడ రాజేష్,%ఖ% కామేష్, పొట్టి రాజేష్, కాకి ఆనంద్, కాకి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండేపూడి ఉదయ్ కుమార్ కి ఎమ్మార్పీఎస్ కి సంబంధం లేదు

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఉత్తర కోస్తా నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ ఒక వర్గంగా చలామణి అవుతున్న కొండేపూడి ఉదయ్ కుమార్ మాదిగనకు తన ఆరాధ్య దైవం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు ఎటువంటి సంబంధం లేదని ఆదిస్థానం పిలుపుమేరకు తెలియజేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉత్తర కోస్తాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మందకృష్ణ మాదిగ వర్గం అంటూ మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్న కొండేపూడి ఉదయ్ కుమార్ తమకు ఎటువంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ. ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆరుగోళ్లు పండు , ఎం ఈ ఎఫ్ నాయకులు గోరింట అబ్బులు, ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు, ఎం.ఆర్.పి.ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అధ్యక్షులు ముప్పిడి శ్యాం కుమార్ , ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పెదపూడి ఏసుబాబు, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి హరిబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిని కలిసిన వైసీపీ శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అనుబంధ విభాగాల కమిటీల్లో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా ఏలేశ్వరం నగర పంచాయితీ వైసీపీ నాయకుడు బదిరెడ్డి గోవింద్ ని నియమించారు. తనకి ఈ అవకాశం కల్పించిన పి.ఎ.సి సభ్యులు ముద్రగడ పద్మనాభంని,వైసీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కిర్లంపూడిలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాల వేసి సత్కరించారు .అలాగే ఇటీవల ఏలేశ్వరం నగర పంచాయితీ నుండి పార్టీ కమిటీల్లో నియమించిన వారిని బదిరెడ్డి గోవింద్ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి పరిచయం చేసారు.ఈ సందర్భంగా ప్రతిభ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. అలాగే నూతనంగా కమిటీల్లో నియమించబడ్డ వారందరికీ గిరిబాబు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్,మండలం పార్టీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు దేగల చంద్రమౌళి, పేకల జాన్,జెవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జువ్విన వీర్రాజు,ఏలేశ్వరం పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు లోగీసు శేఖర్,ఏలేశ్వరం ఆర్టిఐ వింగ్ అధ్యక్షుడు దత్తి రాజా,ఏలేశ్వరం పట్టణ మైనారిటీ వింగ్ అధ్యక్షుడు డి నూరిన్ ఖాన్,యూత్ వింగ్ అధ్యక్షుడు ఈపి రాము,పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు దనేడి సురేష్, ప్రధాన కార్యదర్శులు సిరిపురపు రాజేష్ రాజేష్,గొడుగు నాగేంద్ర, కార్యదర్శులు వాడపల్లి శ్రీను,దత్తి రామకృష్ణ,భీశెట్టి రాజా,రెడ్డి రాజా సభ్యులు పప్పల సింహాద్రి,పతివాడ జగదీశ్వరరావు,బంగారు రాజు, రౌతు శ్రీను,చందక్ శేషు,రేపాక నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు పొడవడం జగన్ కుటుంబానికి చెందిందని మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

వెన్నుపోటు పొడవడం జగన్ కుటుంబానికి చెందిందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు . కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రాజువారి కోటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మీడియా సమావేశంలో మాట్లాడు జగన్మోహన్ రెడ్డికి వెన్నుపోటు పొడవటం జగన్ కుటుంబానికి వాళ్ళ తాతల కాలం నుంచి అలవాటని అలాంటి కుటుంబం నుండి వచ్చిన జగన్ వెన్నుపోటు అంటూ ప్రజల ముందుకు రావడం హాస్యాస్పదమని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎల్ వర్మ అన్నారు.

ప్రజలకు వెన్నుపోటు పొడిచిన నేత జగన్ రెడ్డని... జగన్ తన సొంత కుటుంబాన్నే వెన్నుపోటు పొడిచారని ఎద్దేవా చేశారు. లిక్కర్ తదితర కేసుల్లో వైసీపీ నేతలు వరుసగా జైలుకు వెళ్లడంతో జగన్ కు వెన్నులో వణుకు పుడుతోందని.. జగన్ ఓటమి తర్వాత తన అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకు వెన్నుపోటు అంటూ ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు.చంద్రబాబు డీఎస్సీ ప్రకటించి, దీపం పథకం అమలు చేశారని... రోడ్లకు మహర్దశ తీస్కుని వచ్చారని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీశ్రేణులు మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరం నగేష్ రాయుడు శ్రీనుబాబు ఏలేరునీటి సంఘం అధ్యక్షులు సోము సత్తిబాబు మండల అధ్యక్షులు గంగాధర్ శ్రీను దొరబాబు సుబ్బారావు రామన్న రాజుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తుని రత్నాచల్ రైలు దగ్ధం కేసు తిరగతోడుతున్న ఏపీ ప్రభుత్వం

## కేసు కొట్టివేతపై అప్పీల్ కి వెళ్లాలని నిర్ణయం

ప్రజా భూమి ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జ్



ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కాపు నేతలపై వైసీపీ ప్రభుత్వం ఎత్తివేసిన కేసులపై పునర్విచారణ కోసం హైకోర్టుకు అప్పీల్ కు వెళ్లాలంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ని ఆదేశిస్తూ హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ 2016లో తుని సమీపంలో ముద్రగడ పద్మనాభం సహా పలువురు ఇతర కీలక నాయకుల ఆధ్వర్యంలో జరిగిన సభ ఉద్రిక్తం గా మారింది.అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అటుగా వెళుతున్న రత్నాచల్ ఎక్స్ప్రెస్ ను తగుల పెట్టడం దేశవ్యాప్తంగా ఎంత గానో సంచలనాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. అప్పుడు అధికారం లో ఉన్న టిడిపి ప్రభుత్వం దీనిపై సీరియస్ గా స్పందించింది. సంపూర్ణ దర్యాప్తుకు ఆదేశించడమే కాకుండా ముద్రగడ సహా అనేక నేతలందరిపై కేసులు నమోదు చేసింది.మరో వైపు ఇలాంటి విషయాల్లో అత్యంత కఠినంగా ఉండే రైల్వే డిపార్ట్మెంట్ తనదైన సెక్షన్ లు నమోదు చేస్తూ విచారణ ప్రారంభించింది.

**ఈ కేసులను ఎత్తి వేసిన జగన్ ప్రభుత్వం** : అయితే 2019 అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాపు ఉద్యమకారులపై నమోదైన కేసులను ఎత్తివేసింది. విజయవాడలోని 7 వ మెట్రోపాలిటన్ అదనపు జడ్జ్, కోర్ట్ ఫర్ రైల్వేస్ ఈ కేసులను 2021 లో కొట్టివేశారు. అయినప్పటికీ రైల్వే శాఖ తర్వాత ముద్రగడ సహా కొందరికి సమన్లు జారీ చేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ కేసును తిరగతోడాలని నిర్ణయించింది. క్రొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ నాగరిక సురక్ష సంహిత (బి ఎన్ ఎస్ ) 2023 లోని యాక్ట్ నెంబర్ 46 ప్రకారం ఈ కేసు కొట్టి వేత పై పై కోర్టు కు అప్పిలుకు వెళ్లాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ని ఆదేశించింది. సంబంధించి రాష్ట్ర హోంశాఖ దీనికి సంబంధించిన ఆర్డర్ ను రిలీజ్ చేసింది. దీనితో ముద్రగడ పద్మనాభం సహా ఆనాటి కేసులు ఎదుర్కొన్న వారందరికీ మరోసారి న్యాయపరమైన చిక్కులు తప్పవని తెలుస్తోంది. మరి దీని పరిణామాలు రానున్న రోజుల్లో ఏవిధంగా ఉండనున్నాయో వేచి చూడాలి.

# వెన్నుపోటు , గొడ్డలి వేటు పేటెంటు జగన్ మోహన్ రెడ్డి దే

ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే సత్య ప్రభ..

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



జూన్ 4 న వెన్నుపోటు దినంగా వైస్సార్సీపీ నిరసన కార్యక్రమం చేస్తామనడం విడ్డూరంగా ఉందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ తల్లికి, చెల్లికి వెన్నుపోటు , బాబాయిపై గొడ్డలి వేటు వేసిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే నని సత్యప్రభ రాజా విమర్శించారు. ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి ఏ మాత్రం మారలేదు ఆరోపించారు.రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిందని ప్రజలు అందరూ ఏడాదిగా ఆనందంగా ఉన్నారని ఆమె వ్యాఖ్యానించారు. జూన్ 4 తేది న రాష్ట్రానికి వైసీపీ పీడ వదిలి – కూటమి సుపరిపాలన సంవత్సరం కాలం అయ్యిందన్నారు . ప్రజలు ఆ పార్టీని భూస్థాపితం చేసి వారికీ కేవలం 11 సీట్లకు మాత్రమే ప్రజలు పరిమితం చేసినా వారి దుష్ట ఆలోచన లో ఏమాత్రం మార్పు రాలేదని సత్య ప్రభ అన్నారు.మద్యం, క్వార్జ్, ఖనిజం కేసుల్లో వైసీపీ వారు ఉన్నందున ఆ కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వెన్నుపోటు దినం డ్రామాలు నిర్వహిస్తున్నారని ఆమె విమర్శించారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు, ఎన్నో వేధింపులతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఏడాదిగా ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారన్నారు.మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమ పథకాలకు వెన్నుపోటు పొడిచి ఆ నిధులను దారిమళ్ళించారని ఆమె మండిపడ్డారు. కార్మికులకు అన్యాయం చేశారని, మెగా డీఎస్సీ వేయకుండా నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారని, ఇలా అనేక విధాలుగా ప్రజలను వెన్నుపోటు పొడిచిన వైసీపీ పార్టీ నేడు వెన్నుపోటు దినం నిర్వహించడం చాలా హాస్యాస్పదమని ఆమె ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు గొడ్డలి వేటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి

**నమ్ముకున్న కుటుంబాన్ని, అందలమెక్కించిన కాంగ్రెస్ ను, ముఖ్యమంత్రిని చేసిన అన్ని వర్గాలను నమ్మించి వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి**

**జగన్ పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ వైసీపీ నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఎద్దేవా చేస్తూ ఈ రాష్ట్రంలో నిజమైన వెన్నుపోటుదారుడు, గొడ్డలి వేటుదారుడు ఉన్నారంటే అది ప్రతిపక్ష హోదా కూడా లేని ప్రతిపక్ష నాయకుడు పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. జగన్ కుటుంబమే వెన్నుపోట్లు పొడుస్తూ అందలమెక్కిందని తన తాత రాజారెడ్డి తనకు ఆశ్రయం కల్పించిన వ్యక్తిని అంతమొందించి కోట్లాది రూపాయల మైన్స్ దోచుకున్నారని, ఒక పంచాయతీ సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు రాజకీయ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి న వ్యక్తి జగన్ రెడ్డి అని అన్నారు. కేవలం ఆస్తి కోసం తన సొంత తల్లిని చెల్లిని బయటికి గెంటేసిన వ్యక్తి జగన్ అని తనను ఎత్తుకు పెంచిన సొంత బాబాయిని హత్య చేయించిన వ్యక్తులను కాపాడి సొంత బాబాయిని వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఈ జగన్ రెడ్డి అన్నారు. నమ్మి ఓట్లు వేసిన అన్ని వర్గాలను మోసం చేసి ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కిన వ్యక్తి జగన్ రెడ్డి అని, ఆడపడుచులకు మద్య నిషేధం ఏమైందని, యువతకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ఐదు సంవత్సరాలలో ఎప్పుడైనా విడుదల చేసేవాని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి నిన్ను నమ్మిన అన్ని వర్గాలను మోసం చేశావన్నారు. సంవత్సర కాలంలోనే 60 శాతం హామీలను అమలు చేసి సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తూ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఒక నిబద్ధతతో పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై నీ కుట్రలు సాగవు. జగన్ రెడ్డి నీకు సవాల్ విసురుతున్నాను నువ్వు మా నాయకుడితో కాదు నాతో చర్చకు రా నేను సిద్ధం నేను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం మచ్చలేని నాయకుడిగా నేనున్నాను. 15 సంవత్సరాల నీ రాజకీయ జీవితంలో అన్నీ మచ్చలే దమ్ముంటే చర్చకు రా అని జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, జీనుమణి బాబు, పైడిపాల సూరిబాబు, ముంద్రు ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, నల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పేదలక అన్నదానం:

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట పట్టణం లో పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తుమ్మలపల్లి రమేష్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు.అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,సత్తి సోమరాజు, గంధం శ్రీను,మండపాక బాపన్న దొర, డ్రిల్ మాస్టారు,గంధం వంశీ, అడ్డురి పద్మరాజు జగంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్ సిండికేట్ (దళారీల )దోపిడీతో కుదేలవుతున్న రైతాంగం

**ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**

ప్రజాభూమి, పెద్దాపురం




జిల్లాలోని రైస్ మిల్లర్స్ సిండికేట్గా ఏర్పడి రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను అతి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ రైతులను అదోగతి పాలు చేస్తున్నారని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో రైతులతో సమావేశం అయ్యి రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారంటూ నిరసన దర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్స్ సిండికేట్ గా ఏర్పడి అతి తక్కువ ధరకే రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి దోచుకుంటున్నారన్నారు. ముందుగా సన్నా,సిన్న కారు రైతులకు గ్రామాలలో ఉన్న వ్యాపారుల ద్వారా పెట్టుబడికి అప్పులు ఇప్పించి , తర్వాత రైస్ మిల్లర్స్ తరఫున వ్యాపారులు తమ చెప్పిన రేటుకే ధాన్యం తమకే అమ్మే విధంగా రైతులను లొంగదీసుకుంటున్నారన్నారు. ప్రతి బస్తా ధాన్యం దగ్గర 10 కేజీల చొప్పున దోచుకుంటున్నారన్నారని, వాపోయారు. ఒకపక్క ఎరువులు, పురుగుల మందులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి అన్నారు. డి.ఎ.పి బస్తా ధర గత సంవత్సరానికి ఇప్పటికే వంద రూపాయలు ఒకేసారి పెంచారని అన్నారు. రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఆరుకాలం శ్రమించి పంటను తీస్తే రైతుల వద్ద నుండి దళారులు దోచుకుంటున్నారని విమర్శించారు. కౌలు రైతులకు, సన్న చిన్న కారు రైతులకు సహకార బ్యాంకు ద్వారా లోన్లు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళారులను అరికట్టి ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్, కర్రీ తమ్మ రావు, మాదిరెడ్డి తాతయ్య, కర్రీ శ్రీను, మిరియాల రామకృష్ణ, మిర్యాల రాంబాబు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## మురికి కాలువలపై ఆక్రమణలు తొలగించుకోండి

### -వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని వార్డుల్లో ప్రజలు మురికి కాలువలపై ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించు కోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. వార్డు పర్యటనలో భాగంగా మంగళవారం ఆజాద్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆజాద్ నగర్ లో రహదారులు, మురికి కాలువలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డులో ఉన్న డ్రైనేజ్ ల నుండి వస్తున్న నీరు అంతా పెద్ద కాలువలో కలుస్తూ, అక్కడి నుండి చెరువు కాలువకు అనుసంధానం అయ్యే విధంగా ఏర్పాటు చేస్తామని, చాలా చోట్ల కాలువల పైన నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తే ఆ కాలువలలోని సిల్ట్ ను తొలగించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హిందూపురం పట్టణాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక నిధులు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే సంబంధిత నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జబీవుల్లా, టీడీపీ నాయకులు బుల్లెట్ జియా, అన్వర్, రియాజ్, నయాజ్, ఇంచార్జ్ ఎమ్.ఈ. దస్తగిరి, ఏ.సి.పి. చంద్రమ్మ, ఏ.ఈ. శంకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మలేరియా నివారణ పై ఆశా కార్యకర్తలకు అవగాహన

### లేపాక్షి లో మలేరియా నివారణ ర్యాలీ





ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా మలేరియా నివారణ ఉపాయాలను ఆశా కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. మలేరియా నివారణ మాస ఉత్సవంలో భాగంగా జరిగిన అవగాహన సమావేశంలో డాక్టర్ వెంకట చిరంజీవి మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు సంబంధిత గ్రామాల్లో మలేరియా నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పల్లో నీరు నిలువ ఉన్నట్లయితే దోమలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఇంటి ఆవరణలో క్రమం తప్పక వేపాకు పొగ వేయాలన్నారు. ఆ పొగ వల్ల దోమలు నశించిపోతాయని సూచించారు. రాత్రి సమయాల్లో దోమతెరలు వాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ సూచించారు.ఎవరికైనా మూడు నాలుగు రోజులపాటు చలితో కూడిన జ్వరం వస్తే వెంటనే సమీపంలోని ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల నివారణకు పాటుపడే విధంగా ప్రజలను చైతన్య పరచాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రమణ్యం, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం-ఎంపిడిఓ సరస్వతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

యోగా అభ్యసనం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్రపై వ్యాసరచన, చిత్రలేఖన తదితర పోటీలను ఈఓఆర్డీ శివ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాస రచన పోటీల్లో గగన్ సాయి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంపిడిఓ సరస్వతి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యోగా సాధన ద్వారా శరీరానికే కాకుండా మనస్సుకు కూడా ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. యోగా సాధనను నిత్య జీవితంలో ఒక అంశంగా మలుచుకోవాలని, తద్వారా ఆరో గ్యంగా, చురుకుగా జీవించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతేబిదనూరు ఆయుష్ అసుపత్రి వైద్యురాలు అనూరాధ, కార్యదర్శి కెంచరాయప్ప, యోగా శిక్షకులు,ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించండి


### -మున్సిపల్ కమిషనర్ చాంబర్ ఎదుట ఏఐటీయూసీ ఆందోళన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘంలో పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎఐటియూసి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, కార్మికులు మృతి చెందితే వారికి న్యాయంగా ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేక పోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని మండిపడ్డారు. వెంటనే బెనిఫిట్స్ చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. 220 మంది కార్మికులకు చెందిన పిఎఫ్, ఈఎస్ఐ నిధుల్లో రూ.4.94 లక్షలు సొంత ఖాతాల్లోకి మళ్లించుకున్నారని, దీనిపై సమగ్రంగా విచారణ జరపాలన్నారు. దీంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సిద్దగిరి సురేష్, ఏఐటియుసి సంయుక్త కార్యదర్శి ఇస్మాయిల్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సలహాదారుడు ఈరప్ప, సహాయ కార్యదర్శి బాలాజీ, వినోద్, వెంకటేష్, ఉపాధ్యక్షులు కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్ సి పి వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి:కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి..!



ప్రజాభూమి, చంద్రగిరి:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకునియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంటలకు చంద్రగిరి బస్టాండ్ పరిధిలోని టవర్ క్లాక్ కూడలి వద్ద వెన్నుపోటు దినోత్సవం సందర్భంగా నిరసన కార్యక్రమం జరుగుననిచంద్రగిరి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసి,మాజీ సింగల్ విండో చైర్మన్లు,మండల నాయకులు,సర్పంచులు,ఎంపీటీసీలు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు అందరూ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## వామ్మో జూన్ మాసం..! ఓవైపు వ్యవసాయ పనులు...-మరోవైపు పిల్లల చదువులు

### -తడిసి మోపెడు కానున్న ఖర్చులు
### -యథేచ్ఛగా ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ
### -పాఠశాల ప్రాంగణంలోనే స్టోర్లు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యను వ్యాపారంగా మార్చుకున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు 2025-26 విద్యా వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలిన పలు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారం వ్యవహరిస్తూ అడ్మిషన్ ఫీజులు, పుస్తకాలు, అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు 300 పైగా ఉన్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ల పేరుతో ఇంటింటా ప్రచారం చేస్తూ తమ కళాశాలల్లో చేర్పించాలంటూ ఊదరగొడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యా వ్యవస్థను హేళన చేస్తూ తమ పాఠశాలలోనే అత్యాధునిక విద్య అందుతుందంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అందినంత దోచుకునే ప్రయత్నాల్లో తమ పాఠశాలలో విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేసి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఓవైపు పల్లెల్లో వ్యవసాయ పనులు మొదలు కాగా మరోవైపు పిల్లల చదువులు రైతు కుటుంబాలకు తడిసి మోపెడు కానున్నాయి. వ్యవసాయ పనులకు విత్తనాల కొనుగోలు నుండి ఎరువులు, పురుగుల మందులు తదితర వాటికోసం లక్షలాది రూపాయలు రైతులు వెచ్చించాల్సి ఉండగా అదే తరహాలో పిల్లల చదువుల కోసం ఫీజులు, పుస్తకాలు, మాదిరి దుస్తులు తదితర వాటి నిమిత్తం కూడా వెచ్చించాల్సి ఉండడంతో ఈ నెలలో రైతు కుటుంబాలకే కాకుండా అన్ని వర్గాలకు ఖర్చులు తలకు మించిన భారం కానున్నాయి.

### ప్రతి ఏటా ఫీజుల మోత...

ప్రతి విద్యా సంవత్సరం కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రతి తరగతికి ఫీజులను పెంచుతున్నారు. ఎల్.కే.జి. విద్యకు రూ.20వేలు అయితే రెండవ సంవత్సరం ఎల్. కే.జీ వచ్చే సరికి ఈ ఫీజు 20 నుంచి 30 శాతం పెంచేస్తున్నారు. ఏమని అడిగితే మార్కెట్లలో అన్ని ధరలు పెరిగిపోతున్నాయని, దీంతో పెంచుతున్నామంటున్నారు. 10వ తరగతి చదివించడానికి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు పడరాని పాట్లు పడుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం...

విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం వలనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతూ వుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు వారి పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలకు పంపకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు పంపుతుండడంతో ప్రజలు సైతం ప్రభుత్వ పాఠశాలలపై ఉపాధ్యాయులకే నమ్మకం లేదని ఆలోచించి అప్పోసోప్పో చేసి లక్షలు వెచ్చించి కార్పొరేట్ విద్యా సంస్థలను ఆశ్రయిస్తున్నారు. అధికారులు ప్రభుత్వ పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన వసతులన్నింటిని కల్పించాల్సి వుంది. ఇది చేయక పోవడం వల్లనే సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల కార్పొరేట్ విద్యాలయాలను తల్లిదండ్రులు ఆశ్రయించడంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి.

### సదుపాయాలు లేకుండా అనుమతులు మంజూరు...

ఒక విద్యా సంస్థను స్థాపించాలంటే ఎన్నో ప్రభుత్వ నియమ నిబంధనలను ఉన్నాయి. అయితే కార్పొరేట్ విద్యాలయాలు స్థాపించడానికి ఈ ఏ ఒక్క నిబంధనలు పాటించకుండా ఎక్కడబడితే అక్కడ కార్పొరేట్ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో నారాయణ, చైతన్య, చైతన్య ఈ టెక్నో మూడు కార్పొరేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. - ఏ ఒక్క విద్యా సంస్థకు కూడా కనీసం విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి కాసింత మైదానం లేదు. ప్రతి సంవత్సరం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించుకోవడానికి స్థలం లేక బయట ఫంక్షన్ హాలులో నిర్వహించుకొంటున్నారు. జిఓ ఎమ్ఎస్ నెంబర్.1 ప్రకారం పాఠశాల తల్లిదండ్రుల కమిటీని ఏర్పాటు చేసి ఫీజులు నిర్ణయించాల్సి వున్నప్పటికి ఎక్కడో ఆ యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను ఇక్కడ అమలు చేస్తున్నారు. వీటన్నింటిపైన విద్యా శాఖ అధికారులు కళ్ళుండి చూడలేని స్థితిలో నుంచి బయటకు వచ్చి కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించాల్సి వుంది.

### నిబంధనలు పాతర..

ప్రతి కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థ ముందు తాము వసూలు చేసే ఫీజుల వివరాలు, రవాణా చార్జీలు డిస్ ప్లే బోర్డులో పెట్టాల్సి ఉంటుంది. జిల్లాలోని ఏ ప్రైవేటు విద్యా సంస్థ ముందు ఇలాంటి బోర్డులేవి కనిపించవు. నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులు ఉండవు. ఏ ప్రైవేట్ విద్యాసంస్థ తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు నెలకు రూ.15 వేలకు మించి జీతాలు ఇవ్వడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేలు, లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే విద్యా సంస్థలు తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రం తక్కువ జీతాలు ఇస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయి.

### యదేచ్ఛగా పుస్తకాలు, యూనిఫారాలు అమ్మకాలు

ప్రతి విద్యా సంవత్సరం స్టేషనరీ పేరుతో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు లక్షల రూపాయల్లో దండుకుంటున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎలాంటి నోటు పుస్తకాలు, అచ్చు పుస్తకాలు, విక్రయించరాదనే నిబంధనలు ఉన్నా ఎక్కడా అలాంటి నిబంధనలు పాటించడం లేదు. ఇష్టానుసారం పుస్తకాలు, యూనిఫామ్ ఇతర స్టేషనరీ పేరుతో దోచుకుంటున్నా ఈ విద్యాసంస్థలను ప్రశ్నించే నాథుడే కరువయ్యారు. కట్టడి చేయాల్సిన ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో వీరి దోపిడీకి విద్యార్థుల తల్లిదండ్రులు విలవిలలాడిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీనుండి రక్షించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

### కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోనే వరకు ఉద్యమిస్తాం- ఈరేష్ ఎస్.ఫ్.ఐ జిల్లా అధ్యక్షులు



విద్యను వ్యాపారం చేసి విద్యార్థులను పుస్తకాల పురుగులుగా చేసి వారి మరణాలకు కారణ మవుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే విద్యాశాఖ కా ర్యా ల య ా ల న ం ముట్టడిస్తామని, నిబంధనలు పాటించని, ఫీజుల పేరుతో, పుస్తకాల నుంచి యూనిఫాం పేరుతో దోపిడికి పాల్పడితే ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో అలాంటి విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. దీనికి పూర్తి భాధ్యత విద్యాశాఖ అధికారులే వహించాల్సి ఉంటుందన్నారు.

## కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు.



ప్రజాభూమి, లేపాక్షి:

కిషోర బాలికలు ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే ప్రతి అడుగులో సమష్టి కృషితో చేయూతనిద్దామని ఐసీడీఎస్ అధికారులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కంచి సముద్రం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. కిశోరి వికాసం కార్యక్రమంతో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈకార్యక్రమ లక్ష్యమని సూచించారు. బాలికలో ఆత్మరక్షణ,డిజిటల్ భద్రత, సైబర్క్రైమ్, ఆన్లైన్ వేదింపు లపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించారు .కిషోరి బాలికల ఆరోగ్యం ,పోషణ,రుతు శుభ్రత, టీనేజ్ గర్భవతులు గురించి వివరించారు. బాల్య వివాహాలతో ఏర్పడే అనర్థాలను వివరించారు. కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఇక అనంతపురం టు బెంగళూరు

### నేడు ప్రారంభించనున్న అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము

బెంగళూరుకు అనంతపురము నుంచి ప్రారంభమయ్యే ఓ రైలు ఉంటే బాగుంటుందనుకుంటున్న నగర ప్రజల చిరకాల వాంఛ బుధవారం నెరవేరబోతోంది. ఈ రైలు కోసం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పట్టుదలతో చేసిన కృషి నేడు ఆవిష్కృతం కాబోతోంది. ఈ రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది. ఈ నూతన రైలు సేవను బుధవారం (జూన్ 4, 2025) మధ్యాహ్నం 2.10 గంటలకు మన ఎంపీ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. సమక్షంలో జరగనుంది. ఈ రైలు అనంతపురం నుంచి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుంది. ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, వి.సోమన్నకి, అలాగే దక్షిణ మధ్య, దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్లకు, అధికారులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడనుందనడంలో సందేహం లేదు.

## సైకో పాలనపై విజయం సాధించి నేటికీ ఒక సంవత్సరం: పులివర్తి నాని..!

ప్రజాభూమి ,చంద్రగిరి:

సైకో పాలనపై ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించి, ఎమ్మెల్యేగా పులివర్తి నాని ప్రాణాలు సైతం ప్రాణంగా పెట్టి, పోరాడి విజయం సాధించి, జూన్ 4వ తేదీకి ఒక సంవత్సరంపూర్తవుతుంది. ఈ విజయాన్ని చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోపెద్దపండుగలా జరుపుకోవాలని ఎన్డీఏ కూటమి నాయకులకి కార్యకర్తలకి తెలియజేయడమైనది. ఈ సందర్భంగా అన్ని ప్రధాన కూడలిలో విజయోత్సవ సంబరాలలో భాగంగా బాణాసంచా కాల్చి, ముగ్గులు వేసి, కేక్ కటింగ్ లు, మొదలగు వేడుకలను నిర్వహించవలసిందిగా ఎమ్మెల్యే పులివర్తి నాని కోరడమైనది. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్రంలోసైకో పాలన నుంచి ప్రజలు విముక్తి పొందిన రోజు జూలై 4 అని,రాష్ట్ర ప్రజలు చాలా సంతోషంగా, ఆనందంగా ఉన్న రోజు అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం హ్యాపీ డే నిర్వహిస్తుందని,

రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం అంటున్న జగన్ కోటరీ అనేక ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి అని,హౌసింగ్, పెన్షన్ ఇవ్వకుండా ప్రజలను మోసం చేసింది వైసీపీ కదా%ొ%? శివకుమార్ పార్టీని లాగేసుకోవడంవెన్నుపోటు కాదా..?బాబాయిని గొడ్డలిపోటు వేసినందుకు వెన్నుపోటు దినమా.?

మెగా డీఎస్సీ, మద్యపాన నిషేధం అంటూ హామీలు తుంగలోతొక్కినందుకు వెన్నుపోటు దినమా అంటూ వైసీపీ తేల్చాలి అన్నారు.అమ్మను, చెల్లెలిని మోసం చేసినందుకు వెన్నుపోటు దినం గా ప్రకటించారా. వైసీపీ పార్టీ తెలుపాలి అన్నారు.వెన్నుపోటు దినం అంటూ మీరు ప్రజలను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారు.

11 ఎమ్మెల్యే, 164 నియోజకవర్గ ఇంచార్జ్ లు ఈ వెన్నుపోటు దినం పై పునరాలోచించాలి.సూపర్ సిక్స్ అంచెలంచెలుగా అమలు చేస్తోంది కూటమి ప్రభుత్వం. మేము చెప్పిన హామీలకంటే అధిక సంక్షేమాలను, అందిస్తున్నామని అన్నారు.చెత్త




పన్నును రద్దు చేశాం%ొ% అన్న క్యాంటీన్ తెరిచి పేదలకు ఆకలితీర్చాం.మరమ్మత్తులకు గురైన రోడ్డులను పునఃనిర్మించాం. ఈ నెల తల్లికి వందనం విడుదల చేస్తున్నాం. మహిళలకి బస్సు ఉచిత ప్రయాణం ఆగస్ట్ 15మంచి ప్రారంభం.

ఏడాదికి 5 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించేలా చర్యలు.

చంద్రగిరిలో యోగ డే నిర్వహణ%ొ% భారీ స్థాయిలో రాయలవారి కోటాలో యోగ డే. నాపై జరిగిన దాడి పై ఇంకా ఛార్జ్ షీట్ ఫైల్ కాలేదు. తుడాలో భారీ అవకతవకలు జరిగాయి. ఇప్పటికీ వైసీపీకి కొందరు అధికారులు కొమ్ము కాస్తున్నారు. స్టేట్ విజిలెన్స్ విచారణలో తుడాలో జరిగిన అవకతవకలు వెలుగులోకి వస్తాయి.

డ్రగ్స్ కేసులో ఓ కానిస్టేబుల్ పట్టుబడటం, గత వైసీపీ పాలనకు నిదర్శనంఅని అన్నారు.

## నేడు పులివెందులలో జరగబోయే వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేయండి

### పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పిలుపు

ప్రజాభూమి, పులివెందుల



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపిలుపు మేరకు బుధవారం నిర్వహించనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2025 జూన్ 4 నాటికి ఏడాది పూర్తవుతుందన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం ఇచ్చి హామీలలో ఏ ఒక్కటి (సూపర్-6 ) అమలు చేయలేదన్నారు. పైగా ఉన్న పథకాలు తీసివేయడంజరిగిందన్నారు. బుధవారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాల యం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించి ఆర్డీవో కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నా రు. పులివెందులలో జరగబోయే ఈ కార్యక్రమంలో పులివెందుల వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాల అన్ని మండలాల అధ్యక్షు లు ,కౌన్సిలర్లు, కుల సంఘ నాయకులు, కార్యకర్త లు , ప్రజలు పాల్గొన్ని విజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

### మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వికలాంగుల కు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో భాగం గా మంగళవారం పులివెందుల మున్సిపాలిటి పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నివాసముం టున్న ఎం నారాయణరెడ్డి నడవలేని స్థితిలో ఉండడంతో ఆర్డీవో చిన్నయ్య, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి లు విఆర్వో భవ్యతో కలిసి నారాయణరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఈపాస్ మిషన్లో వేలు వేయించి ఆయనకు రావలసిన నిత్యవసర సరుకులను ఇంటి వద్దనే అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందన్నా రు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నా రు. ఇలా ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.

## నేడు పులివెందులలో జరగబోయే వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేద్దాం

### వైయస్సార్ సిపి యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



వైయస్సార్ సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలో నేడు బుధవారం పులివెందులలో జరగ బోయే వెన్నుపోటుదినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమీ ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్నీ ఎండకడుతూ రేపు పులివెందులలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమంలో నియోజకవర్గ యువత నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కార్యకర్తలు తేజ,రాకేష్ మళ్ళీ, జగన్, హరి,పవన్,గణేష్, దాదావల్లీ పాల్గొన్నారు.

## 7న కోనరాజుపల్లెలో శ్రీ అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం కోన రాజు పల్లె అరుంధతి వాడలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఉదయం 10:30 గంటలకు సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు దాతలు సహకారంతో12 గంటలకు అన్నదానం ఏర్పాటు చేశారు మధ్యాహ్నం 1:00 నుండి ఓల్డ్ వృషభరాజ్యములచే మండలాలు పోటీలు నిర్వహించనున్నారు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సౌజన్యంతో బండలాగుడు పోటీల్లో మొదటి బహుమతి 50 వేల రూపాయలు ప్రకటించారు రాజంపేట గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంబావు వెంకటరమణ సౌజన్యంతో ద్వితీయ బహుమతి 40 వేల రూపాయలు ప్రకటించారు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ల సౌజన్యంతో తృతీయ బహుమతి 30 వేలు ఇవ్వనున్నారు కోన రాజు పల్లెకి చెందిన మహేష్ నాయుడు సౌజన్యంతో నాలుగో బహుమతి 20 వేలు ఇవ్వనున్నారు అమ్మవారి పల్లి చెందిన నితీష్ రెడ్డి టైగర్ సుబ్బయ్య యాదవ్ సౌజన్యంతో 5వ బహుమతి 10వేల రూపాయలు ప్రకటించారు అమ్మవారి పలికిందిన ఎర్రయ్య సౌజన్యంతో ఆరో బహుమతి 5000 రూపాయలు ఇవ్వనున్నారు అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవాల్లో భక్తులు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఘనంగా ఆలయ కుంభాభిషేకం

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ అర్చకులు అచ్యుత నారాయణాచార్యుల నేతృత్వంలో ఒంటిమిట్టకు చెందిన అర్చకులు వీణా మనోజ్ కుమార్, మోహనాచార్యులు, ప్రశాంత్, సత్యనారాయణాచార్యులు,శ్రీనివాస్ రాఘవన్, గురుచరణ్ వేద మంత్రోచ్చారణతో ఆలయ గోపురంపై సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆవాహిత ప్రధాన కలశ పునఃఆరాధనలు, తిరుప్పావై పఠనం, ధన్వంతరి మహావిష్ణు హెూమాలు, మహా పూర్ణాహుతి, ప్రధాన కలశ విసర్జన, మహాకుంభ ప్రోక్షణ, పవిత్ర విసర్జన, చతుర్వేద ఇతిహాస పురాణ ఉపనిషత్ దివ్య ప్రబంధ పఠనంలు, మహా మంగళ హారతి, వేద మహాదాశీర్వవచనం తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. ఆలయంలో విద్యార్థులు చేసిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవాలు వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారని తెలిపారు.





## ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని, నాయకులకు, కార్యకర్తలకు అండగాఉంటామని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫల మైందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూట మి ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు మాయమాట లు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు వేచి చూస్తున్నారన్నా రు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. 12 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయింద న్నారు. మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణి లో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## అల్ల నేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు: షుగర్ వ్యాధిని తగ్గించుకోవచ్చు

ప్రజాభూమి పులివెందుల టౌన్



అల్ల నేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెప్తున్నారు. మనకు ప్రకృతి అనేక పండ్లను కాలానుగుణంగా అందిస్తూ ఉంటుంది. వాటిలో అల్ల నేరేడు పండ్లు, మే నెలలో ప్రారంభమై జూన్, జూలై, వరకు లభిస్తాయి. ఈ కాయలను తినడం వల్ల మనం వాతావరణ మార్పుల కారణంగా వచ్చే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. ఈ కాయలు చూడడానికి చిన్న ఉసిరికాయల మాదిరి ఉంటాయి. ఈ చెట్లు ఎక్కువగా అటవీ ప్రాంతాల్లో పెరుగుతాయి. అటవీ ప్రాంతాల్లో నివసించే వారు వీటిని అడవుల నుండి సేకరించి పట్టణాలకు తెచ్చి అమ్ముతూ ఉంటారు. ఎక్కువగా అడవులల్లో తిరిగే వారు ఈ కాయలను నోట్లో వేసుకుని చప్పరిస్తూ నీటిని మింగుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల దాహం వేయకుండా ఉండడంతో పాటు శక్తిని కూడా కోల్పోకుండా ఉంటారు. అలాగే ఈ కాయలను చప్పరిస్తూ నడవడం వల్ల ఎంత దూరం నడిచినప్పటికి కాళ్ల నొప్పులు రాకుండా కూడా ఉంటాయట. అదే విధంగా అల్ల నేరేడు చెట్టు దగ్గర చక్కటి సువాసన వస్తూ ఉంటుంది. ఈ చెట్టు గాలిని పీలిస్తే మనసుకు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. అలాగే ఈ చెట్టు గాలిని పీల్చడం వల్ల మనం అనేక అనారోగ్య సమస్యలను కూడా దూరం చేసుకోవచ్చు. అలాగే వీటిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఈ పండ్లు తినడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చు అని చెప్తున్నారు. ఈ కాయలను తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ కాయలను మజ్జిగలో ఊరవేసుకుని మరి కొంతమంది తింటూ ఉంటారు. అలాగే నిమ్మకాయ పచ్చడిలో వేసుకుని తింటూ ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ లబారిన పడకుండా ఉండవచ్చు. అదే విధంగా అల్ల నేరేడు పండ్లు ను తీసుకోవడం వల్ల శరీరంలో విష పదార్థాలు, వ్యర్థాలు తొలగిపోతాయి. రక్తంలో రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది. అలాగే ఈ కాయలను తినడం వల్ల నాడీ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.మెదడు చురుకుగా పని చేస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు రాకుండా ఉంటుంది. అదే విధంగా ఈ అల్లనేరేడు పండ్లు తినడం వల్ల మూత్రపిండాల సమస్యలు తగ్గుతాయి. లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. లైంగిక సమస్యలతో బాధపడే వారు ఈ అల్ల నేరేడు పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ కాయలను పిల్లల నుండి పెద్దల వరకు ఎవరైనా తినవచ్చు. ఈ విధంగా అల్లనేరేడు పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఇవి లభించే కాలంలో వీటిని వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## మలేరియా నివారణ మహెూత్సవాలు

### దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి సి హెచ్ ఓ సాంబశివారెడ్డి

ప్రజాభూమి బ్రహ్మంగారి మఠం



దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిహెచ్ఓ సాంబశివారెడ్డి ప్రజలకు తెలిపారు. బ్రహ్మంగారిమఠం పిహెచ్సి లో మంగళవారం మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో దోమల బెడద ఉన్నందున గ్రామంలోని ప్రజలు దోమతెరలు వాడి మలేరియా,డెంగు తదితర వ్యాధుల నుండి కాపాడుకోవాలని సూచించారు.అలాగే సిబ్బందికి కూడా రాబోవు రోజుల్లో తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ఈఓ నరసింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రవణమ్మ,హెల్త్ అసిస్టెంట్ వెంకటరెడ్డి,ఎంఎల్ హెచ్ పి లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ- తహసిల్దార్ హరినాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేస్తారని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం శ్రీరాం నగర్ లోని కాలేజ్ రోడ్ లో ఉన్న 8వ డీలర్ షాపు ద్వారా నడవలేని వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి డీలర్ ఏలిశమ్మ నుండి తహసిల్దార్ హరినాథ్ రెడ్డి రేషన్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉంటే అలాంటి వారందరికీ ప్రతినెల డీలర్ ఇంటి వద్దకే వెళ్లి బియ్యాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే నడవలేని వికలాంగులకు కూడా బియ్యం ఇంటి వద్దనే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రేషన్ బియ్యం కోసం కార్డుదారులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా డీలర్ షాపుల వద్ద బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి కూలీలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చు అన్నారు. తూకాలలో కూడా డీలర్లు మోసం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్ల కు డి.బి.టి యంత్రాల పంపిణీ

ప్రజాభూమి ముద్దనూరు



మండల మండల పరిధిలోని ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించి, దుకాణాల యజమానులకు డి.బి టి, యంత్రాలను వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి పంపిణీ చేశారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో ఎరువుల వ్యాపారం చేసే రైతులకు మోబి ఓషియన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన స్మార్ట్ పి ఓ యస్ డిబిటి మిషన్ లను ఉచితంగా కంపెనీ ఉద్యోగి యమ్.డి.టి ఏరాసి. గోవర్ధన్ రెడ్డి డీలర్లకు అందించినట్లు తెలిపారు.ప్రతి డీలర్ ఈ డిబిటి మిషన్ ద్వారానే ఎరువుల వ్యాపారం చేస్తూ రైతులకు అమ్మిన ప్రతి బస్తాను ఈ పాస్ మిషన్ లో నమోదు చేసి వ్యాపారం చేయాలి అన్నారు. డిబిటి మిషన్ లో స్టాక్ వివరాలకు, గోడౌన్ లో నిల్వ ఉన్న వివరాలకు వ్యత్యాసం ఉండరాదు అన్నారు. తదుపరి కోరోమాండల్ కంపెనీ ఉద్యోగి యమ్.డి.టి. వై.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాస్ మిషన్ వాడే విధానం పని చేసే విధానం గురించి డీలర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో డీలర్లు కంపెనీ ఉద్యోగి రామేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## సుపరిపాలన ఏడాది పోస్టర్ ను ఆవిష్కరించిన జనసేన నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె




ఉమ్మడి కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గం, స్థానిక పట్టణంలో కూటమి పాలన మొదలై ఏడాది అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 4వ తేదిన "సుపరిపాలన మొదలై ఏడాది" అనే కార్యక్రమం చేపట్టాలని జనసేన పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పులివెందుల నియోజకవర్గ పోస్టర్ ను ఆ నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి దక్కిన మహర్దశకు ప్రతీక గా జనసేనాని ఆదేశాల మేర కు తన ఆద్వర్యంలో ఈ నెల 4 వ తేదీన ఉదయం రంగవల్లులతో మన ముంగిళ్లను అలంకరించి, సాయంత్రం దీపాలను వెలిగించి సంక్రాంతి - దీపావళి కలబోసిన వేడుక చేసుకుందామని ఆయన అన్నారు. గత పాలన వల్ల గాడి తప్పిన రాష్ట్రానికి విముక్తి లభించిందని చెప్పారు. రాజధాని లేని సమస్య ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు. రాష్ట్రానికి రెండు కళ్ళ లాంటి అమరావతి, పోలవరం అభివృద్ధికి చర్యలు సుగమ మయ్యానని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ రెడ్డి, రమణయ్య, చెన్నక్రిష్ణా రెడ్డి, నారాయణ, గంగరాజు, రామాంజనేయులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాభూమి, వేంపల్లె

దోమ కాటు వలన మలేరియా వ్యాధి అనేది వస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ దోమ కాటుకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యులు పృద్వి కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం మలేరియా వారోత్సవాల సందర్భంగా మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడదోమ కుట్టడం ద్వారా వస్తుంది అన్నారు. ఈ దోమ మంచినీటిలోనూ, నిల్వ ఉండే నీటిలోనూ పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది అన్నారు. మలేరియా నివారణ చేపట్టాలంటే తొట్లో కులాల వద్ద నీరు నిలువ లేకుండా చేసుకోవాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పి వుంచే దుస్తులు భరించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడేను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దోమ తెరలు తప్పని సరిగా వాడాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలో పనికిరాని చెత్తను ఉంచరాదని చెప్పారు. ఈ కార్యక్రమములో వైద్యులు నిహారిక, శాంతి, సి హెచ్ ఓ వెంకట రత్నం, హెల్త్ ఏడ్యుకేటర్ షఫీ ఉన్నీస, ఎంపిహెచ్ ఈఓ ఫకృద్దిన్, సూపర్ వైజర్ వెంకటలక్ష్మీ, అరుణదేవి, అంకయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.



ప్రజాభూమి



## బీసీబాలికల వసతి గృహాన్నిఏర్పాటు చెయ్యాలి: పిఎల్‌పి యాదవ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం డివిజన్ కేంద్రంలో బీసీ బాలికలకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ మార్కాపురం సబ్ కలెక్టర్ కోరడమైనది సుమారు 15 మందికి పైగా విద్యార్థినులు ప్రతి విద్యా సంవత్సరంలోనూ హాస్టల్ లేని కారణంగా ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించకుండానే తమ తమగ్రామాలకుపరిమితమవుతున్నారు. బాలిక విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి మార్కాపురంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయమని అనేక సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేటు భవనంలో అయినా వసతి గృహాన్ని ప్రారంభించి పేద బీసీ బాలికలను విద్యావంతులను చేసేందుకు కృషి చేయవలసిందిగా సబ్ కలెక్టర్ గారిని కోరడమైనది. వసతి గృహాన్ని శాశ్వత ప్రాతిపదికన స్థల సేకరణ చేసి నూతన భవనాన్ని నిర్మించే ఏర్పాట్లను చూస్తామని కూడా సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడం అయినది. ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లో కూడా పుల్లలచెరువు త్రిపురాంతకం ప్రాంతాల నుంచి కూడా వస్తున్నటువంటి బాలికలకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయడం ద్వారా డ్రాపవుట్లు లేకుండా అందరినీ విద్యావంతులుగా చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సబ్ కలెక్టర్ తగు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇవ్వడం అయినది. ప్రతి విద్యా సంవత్సరం మొదట్లో బీసీ సంఘం వారి అభ్యర్థన మేరకు అప్పటి సబ్ కలెక్టర్లు ఆర్డీవోలు వేరే వసతి గృహాల్లో బాలికలకు కొంత మేరకు అవకాశం కల్పిస్తున్నారని ఇది సరిపోని పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం తప్పనిసరిగా ప్రైవేటు భవనంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా బీసీ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ అబ్రహం రాజకుమార్ శంకర్ గౌడ్ వెంకటేష్ నారాయణ రాంబాబు ముదిరాజ్ పాల్గొన్నారు.

## రైలు క్రింద పడి వ్యక్తి మృతి దర్యాప్తు చేస్తున్న రైల్వే పోలీసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం కేతిగుడిపి గ్రామ సమీపంలోని రైల్వే ట్రాక్ పై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతుడు చిలక నాగయ్యగా పోలీసులు గుర్తించారు. ఇప్పటికే రైల్వే పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లుగా వెల్లడించారు. నాగయ్య ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను విచారణలో తెలియవలసి ఉందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఈ. హరికృష్ణ తెలిపారు.

## ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్గా.. జనాబ్ అబ్దుల్ షంషీర్ సొదాగర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణవాసి రి నియమిస్తూ అపాయింట్మెంట్ లెటర్ అందిస్తున్న. ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అబ్దుల్ షంషీర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు ఈబాధ్యతలను అప్పగించినందుకు మల్లికార్జున్ ఖర్గే గారికి రాహుల్ గాంధీకి ఇమ్రాన్ ప్రతాప్ రికి మరియు ఏపీ అధ్యక్షురాలు షర్మిలమ్మ గారికి మైనార్టీ స్టేట్ ప్రెసిడెంట్ దాదాగాంధీకి ప్రకాశం జిల్లా డిసిసి షేక్ సైదా కి మరియు జాతీయ జిల్లా మహిళా అధ్యక్షురాలు రెహానా బేగంకి పార్టీ నాయకులకు కాంగ్రెస్ పెద్దల అందరికీ ధన్యవాదములు తెలుపుతూ నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు విధేయుడునై ఉండి ఈ పార్టీ పూర్ణ వైభవం తెచ్చు కునేందుకు నా శాయశుక్తుల కృషి చేస్తా అని అన్నారు.

## జశ్విక్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం టౌన్ శుభం ఫంక్షన్ హాల్ నందు యిమ్మడిశెట్టి చిన్న విరరావు,సావిత్రి గార్ల మనుమడు చిన్నారి జశ్విక్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణకై తిరుపతి ఎంపి డిమాండ్

### సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హెూం మంత్రికి లేఖ

ప్రజాభూమి, తిరుపతి



తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబంధించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు.డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కి లేఖ రాశారు.ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని తిరుపతి ఎంపీ స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహెూంశాఖ

## రూరల్ డెవలప్మెంట్ కమీషనర్ కలసిన జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ %డ% రూరల్ డెవలప్మెంట్ కమీషనర్ మైలవరపు కృష్ణతేజ ను విజయవాడలోని ఆయన కా ర్యా ల యం లో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్.

## గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యేపులివర్తి నాని

ప్రజాభూమి,తిరుపతి రూరల్





చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురం పంచాయతీలో వైభవంగా గంగమ్మ జాతరను పంచాయతీ ప్రజలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా పద్మావతిపురం పంచాయతీకి విచ్చేసిన పులివర్తి నాని కి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. పులివర్తి నానికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పద్మావతిపురం పంచాయతీలోని గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి... ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## అప్పలాయగుంటలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజా భూమి, రామచంద్రపురం





అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 06 నుండి 15వ తేదీ వరకు జరుగనున్నాయి. జూన్ 06వ తేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు నిర్వహించారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు సూర్యకుమారాచార్యులు, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరినియోజకవర్గపార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశం..!

-చంద్రబాబుహామీలు మాట ఏమిటి..

- మాఫియాలతో ప్రజలకు నరకం చూపిస్తున్నారు..

- వెన్నుపోటు దినం సమాయత్తం సభలో నేతల వెల్లడి..

ప్రజాభూమి, చంద్రగిరి:






ఎన్నికలకు ముందు మీరు ఇచ్చినహామీలుఏమయ్యాయి చంద్రబాబు.. ఎప్పుడు అమలు చేస్తారు.. మీరు అధికారంలోకి రావడానికి నోటికి వచ్చిన అబద్ధాలన్నీ చెప్పారు.. ఇప్పుడు అమలు చేయమని అడిగితే గల్లా పెట్టెలో డబ్బులు లేవు అంటున్నారు..

నువ్వు చేసిన మోసం.. నయవంచనను ప్రజలకు చెప్పాలనే జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంనునిర్వహించదలిచాం..చంద్రగిరి నియోజక వర్గ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో జరిగే నిరసనలోప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి మండలంలోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంకుభూమనకరుణాకర్ రెడ్డితో పాటు చిత్తూరుపార్లమెంటు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చావా రాజశేఖర్‌రెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ముందుగా చావా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగం చంద్రగిరి నుంచే ప్రారంభమైనట్టుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం చంద్రగిరి నుంచే మొదలు పెట్టారన్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజు నుంచే విధ్వంసం సృష్టించారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు సంక్షేమం దూరమై సమస్యలు దగ్గర అవుతున్నాయని విమర్శించారు. అనంతరం భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాలు మేరకు రేపు జరిగే 'వెన్నుపోటుదినం'ను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి విజయవంతం చేయాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ క్యాడర్ ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. ప్రజలను నిలువునా మోసం చేసి నయవంచనకు గురిచేసిన కూటమి ప్రభుత్వాన్ని కూలదోసేంత వరకు పోరాటం చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది కలిగినా వదిలిపెట్టేది లేదన్నారు. వెన్నుపోటుదినం ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినది మాత్రమే కాదని, 5కోట్ల మంది ప్రజల గొంతుకగా వినిపిస్తోందన్నారు. చంద్రగిరి కేంద్రంగా జరిగే ఈ నిరసన రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా విజయవంతం కావాలని, ఆ రకంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

### చంద్రగిరిలో మాఫియా రాజ్యమేలుతోంది..

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై లోతుగా పరిశీలిస్తే ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడమే కాదు.. మాఫియాను పెంచి పోషిస్తూ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు చొప్పున ప్రతి నెలా నిరుద్యోగ యువతకు ఇస్తామని యువగళం పాదయాత్రకు వచ్చిన అప్పటి మాజీ మంత్రి నారా లోకేష్ మాట ఇచ్చారన్నారు. ఎంత మందికి ఇచ్చారు..? ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. ఉచిత బస్సు తుస్సు మనిపించారని.. ఒక్కొక్కసారి ఒక్కో మంత్రి మీడియా ముందుకు వచ్చి ఉగాది నుంచి ఇస్తాం.. దీపావళికి అమలు చేస్తాం.. సంక్రాంతి నుంచి అమలు చేస్తాం అని ఉత్తుత్తి మాటలు చెబుతున్నారని, పండుగలు అయితే పోతూనే వున్నాయి కానీ ఉచిత బస్సు మాత్రం రాలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలలను కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తే ప్రస్తుతం నిర్వీర్యం చేశారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే నాని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా, భూ మాఫియాలను పెంచి పోషిస్తూ పల్లెల్లో భయానక వాతావరణం కల్పించారన్నారు. గత ప్రభుత్వంలో తుడా నిధులతో ప్రారంభమైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేసుకోవడమే తప్ప కూటమి ప్రభుత్వంలో ఒక్క రూపాయి అయినా తెచ్చి చంద్రగిరిని అభివృద్ధి చేశారా..? అని ప్రశ్నించారు. ఈ రకంగా అన్ని వర్గాల ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై వెన్నుపోటు దినంను విజయవంతం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ పార్టీ నేతలు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## కొబ్బరికాయలఅలంకరణలో శ్రీ మిట్ట గంగమ్మతల్లి..!


ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరిలో శ్రీమిట్ట గంగమ్మఆలయములో మంగళవారం ఉదయం, అమ్మవారికి పంచామృతాభిషేకంతోఅభిషేకంగావించి,పట్టువస్త్రములు కట్టి,బంగారు ఆభరణములు, సువాసనలు గొలిపే పుష్పాలతో శింగారించి, కొబ్బరికాయల అలంకరణ నిర్వహించి, ధూప, దీప, నైవేద్య , కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని,పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయాన్నికి వచ్చిన భక్తులకు ఆలయచైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ అర్చకులు సుబ్బు స్వామి,సుబ్రమణ్యం స్వామితీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా ఎస్.నాగేంద్ర నియామకం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక ప్రభుత్వ వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా నాగేంద్రను నియమిస్తూ హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం నాగేంద్ర ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. దీంతో ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ నాగేంద్రకు కళాశాల అధ్యాపకులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్రలు సత్కరించి అభినందించారు. కళాశాల అభివృద్ధికి మరింత అభివృద్ధి చేయాలని కోరారు.

## వెన్నుపోటు దినం' ను దిగ్విజయం చేద్దాం..చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా భూమి, తిరుపతి రూరల్



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జూన్ 4వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టనున్న "వెన్నుపోటుదినం" నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి భాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తుమ్మలగుంట పార్టీ కార్యాలయంలో 'వెన్నుపోటుదినం' వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. మన చంద్రగిరి నియోజక వర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో జరిగే ఆ కార్యక్రమానికి చంద్రగిరి నియోజక వర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు అన్ని మండలాల నుంచి కొత్తగా పార్టీ పదవులు స్వీకరించిన నేతలు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ నేతలు, గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలతో పాటు పార్టీ సీనియర్ నేతలు, వైఎస్ఆర్ అభిమానులు తప్పక హాజరు కావాలన్నారు. జగనన్నకు అండగా తామంతా ఉండామన్న వాస్తవాన్ని ప్రజలకు తెలియపరిచే అద్భుత అవకాశం వెన్నుపోటు దినం రూపంలో వచ్చిందని, ప్రతి ఒక్కరు బయటకు వచ్చి నిరసన తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677